మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

శనివారం 2 నవంబరు 2024 పేజీలు 8

# ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కేసీఆర్ సర్కార్..

- బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ: 7.12 లక్షల కోట్ల అప్పులకు నెలకు రూ : 5600 కోట్ల వడ్డీలు చెల్లిస్తున్నాం
- వనపర్తిలో 592 మందికి సీఎం సాయనిధి మంజూరు.
- సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీలో బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చేరిగిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్** : ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రజలు అప్పగిస్తే పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో 7.12 లక్షల కోట్ల రూపాయల అప్పుచేసి మిగులు రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చ్చార ని ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. కెసిఆర్ సర్కార్ చేసిన అప్పులకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతినెల 5600 కోట్ల రూపాయల వడ్డీలు చెల్లిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. దీపావళి పండుగను పురస్కరించుకొని గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రజాభవన్ లో ఎమ్మెల్యే మెఘా రెడ్డి లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని రైతులందరికి తప్పకుండా రుణమాఫీ అందుతుందని బిఆర్ఎస్ నేతల మాటలు నమ్మి రైతులెవ్వరు మోసపోవద్దని వారి మాటలు నమ్మవద్దని ఆయన పిలుపునిచ్చారు. మాట తప్పిన బీఆర్ఎస్‌కు రుణమాఫీపై మాట్లాడే అర్హత లేదన్నారు ప్రజావేదికల పైన ప్రసంగాలు ఇచ్చినంత మాత్రాన నిజాలు అబద్ధాలు అవ్వవు అని విమర్శించారు అన్ని వనరులున్న తెలంగాణను 7లక్షల 12 వేల కోట్ల అప్పుచేసి అప్పుల కుప్పగా మార్చింది మర్చిపోయారా అని ప్రశ్నించారు సమావేశాల్లో రైతుల చేత చేతులెత్తించడం కాదని రుణమాఫీ అంశంలో బహిర్గతంగా చర్చకు రావాలని ఎమ్మెల్యే సూచించారు సీఎం పదవి చేపట్టిన నాటి నుంచి నేటి వరకు నిర్విరామంగా ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా 18 గంటలు పనిచేసే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే



మిగతా 2లో

# సర్వేకు అధికారులు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలి

## - జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్



**గద్వాల ప్రతినిధి , మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న కుటుంబాల సామాజిక, ఆర్థిక, విద్యా స్థితిగతుల సర్వేను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అధికారులు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ అన్నారు. శుక్రవారం గద్వాల మున్సిపాలిటీలోని 37వ వార్డు, 20వ వార్డు నందు ఈనెల 6 నుండి చేపట్టనున్న ఇంటింటి సర్వే నిర్వహణ సన్నద్ధతను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే ప్రారంభానికి ముందు నవంబర్ 1నుండి 3వ తేదీలలో ఎన్యూమరేటర్లు ఇంటింటికి తిరుగుతూ వివరాలు సేకరించి, ప్రతి ఇంటికి స్టిక్కర్స్ అంటించాలని అధికారులకు ఆదేశించారు.2011 భారత జనాభా గణన మ్యాప్‌ను పరిశీలించి, సర్వేలో ఈ మ్యాప్‌ను ప్రాథమిక ఆధారంగా ఉపయోగించాలని ఆదేశించారు. ప్రతి వార్డుకు స్పష్టమైన భౌతిక సరిహద్దులు తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రతి వార్డుకు వార్డు నంబర్ ప్రకారం, సర్వే బ్లాకులు విధిగా ఉండాలన్నారు. ప్రతి బ్లాక్‌కు ఒక్కొక్క ఎన్యూమరేటర్, ప్రతి వార్డుకు ఒక నోడల్ అధికారి ఉంటారని, ఆ అధికారి ఎన్యూమరేటర్ల అందరిని పర్యవేక్షిస్తూ, సమన్వయం చేస్తూ సర్వే సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. ఒక ఇంటికి ఒకటి లేదా అంతకంటే ఎక్కువ అంతస్తులు ఉంటే, ఆ ఇంటిని స్పష్టంగా మ్యాప్‌లో గుర్తించాలన్నారు. అలాగే ఇల్లు లేకపోతే లేదా కూలిపోయి ఉంటే, ఆ ఇంటి స్థానంలో ఎర్ర గుర్తుతో మ్యాప్ లో మార్క్ చేయాలని సూచించారు. ఇంటింటి సర్వే నవంబర్ 6 నుండి 18 వ తేదీ వరకు చెపట్టడం జరగాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వే పూర్తయ్యాక నవంబర్ 19 నుండి 27 వ తేదీ వరకు డేటా ఎంట్రీ పనులను ఎలాంటి తప్పులు లేకుండా చూడాలన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమీషనర్ దశరథ్, తహసీల్దార్ మల్లికార్జున్, ఎన్యూమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** దేవరకద్ర మండల కేంద్రంలోని స్థానిక మార్కెట్ యార్డులో శుక్రవారం నాడు దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జిఎంఆర్ మదుసుధన్ రెడ్డి వారి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ప్రతి ఒక్కరు రైతులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఇంతకుముందు గతంలో రైతులు ఎన్నో ఇబ్బందుల పాలు పడ్డారని కావున ఈసారి ఎవరు కూడా ఇబ్బంది పడకూడదని ప్రతి ఒక్క రైతు వరి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంజలి రెడ్డి పట్టణ అధ్యక్షులు ఫారుక్ అలి. పి ఎస్ సి ఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డి. నర్వా. శ్రీనివాస్ రెడ్డి అధికారులు. తాసిల్దార్ కృష్ణయ్య. ఎంపిడిఓ శ్రీనివాసరావు. అగ్రికల్చర్..ఏవో రాజేంద్ర అగర్వాల్. కాంగ్రెస్ కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి. నాయకులు మండల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయంగా ఎదుర్కోలేకనే శ్రీనివాస్ గౌడ్ పై కుట్రలు

## - శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి



**మహబూబ్నగర్ మేజర్ న్యూస్ :** అధికారంలో మహబూబ్నగర్ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను రాజకీయంగా ఎదుర్కోలేకనే కాంగ్రెస్ పార్టీ కుట్రలు పన్నుతుందని శాసనమండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనా చారి అన్నారు. శుక్రవారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అందులు, వికలాంగుల కాలనీలో నిర్వాసితుల ఇల్లు కూల గొడితే బాధితులకు శ్రీనివాస్ గౌడ్ కుటుంబం అండగా నిలిచారని తెలిపారు. శ్రీనివాస్‌గౌడ్ కుటుంబ ప్రతిష్ట దెబ్బ తీసేందుకు వారి సోదరుడు శ్రీకాంత్ గౌడ్ పై అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగాన్ని లెక్క చేయకుండా అయన పోరాటం చేశారని గుర్తు చేశారు. తమ పార్టీ సోషల్ మీడియా ప్రతినిధి వర్ధభాస్కర్ ని పోలీస్ కొట్టడం సరి కాదని, ఇప్పటికైనా ఇలాంటి విధానాలను మానుకోవాలని సూచించారు. హైదరాబాద్ కి సమాంతరంగా మహబూబ్‌నగర్‌ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత శ్రీనివాస్ గౌడ్ అని గుర్తించాలన్నారు . ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోలేదని, అన్ని రంగాల్లో విఫలం చెందిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తున్నదన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం కక్ష పూరిత రాజకీయాలు మానుకోవాలని సూచించారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఎన్ని అక్రమ కేసులు పెట్టిన భయపడేది లేదని,రాబోయేది భారత రాష్ట్ర సమితి ప్రభుత్వమే అన్నారు.హన్వాడ మండలం లోను తమ నాయకులపై కేసులు పెట్టేందుకు జాబితాలు సిద్ధం చేసినట్టు తెలిసిందని ఇప్పటికైనాఇలాంటి కక్షపూరిత విధానాలు మానుకోవాలని కోరారు. తమ నాయకుడు ని కొట్టినందుకు పరామర్శిం చేందుకు ఇంటికి వెళ్లి ఆ తర్వాత పోలీస్ స్టేషన్‌కి వెళ్లి నిరసన తెలిపిన పాపానికి తమపై కేసు నమోదు చేయడం బాధాకరమన్నారు. కూల గొట్టిన వికలాంగుల, అందుల ఇండ్లు కట్టివ్వమని ఎలా తప్పవుతుందని నిలదీశారు. ఏళ్ల తరబడి ఆగిపోయిన అప్పనపల్లి బ్రిడ్జి నిర్మాణం రెండు ఏండ్లలో పూర్తి చేశామని, పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పెద్ద ఆస్పత్రి నిర్మాణం చేశామని వివరించారు. అసత్య ప్రచారాలు తప్పుడు కేసులతో భయపడేది లేదని ప్రజా క్షేత్రం లోకి వెళ్లి ప్రజలకు వివరిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు

మిగతా 2లో

## కేసీఆర్ సర్కార్..

(మొదటిపేజీ తరువాయి)

అర్హత మీకు లేదని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు అభివృద్ధి అంటే కాలేజీలు కార్యాలయలే కాదని గ్రామ గ్రామంలో ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించిన నాడే సర్వతో ముఖాభివృద్ధి సాధించిన వారమవుతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు పదవులు పోయి పది నెలలు కాకముందే కారు కూతలు కూసే నాయకులు ముందు ఆసుపత్రులలో చేరి మంచి వైద్యం చేయించుకోవాలని సలహా ఇచ్చారు నియోజ కవర్గ ప్రజలందరికీ ఇందిరమ్మ రాజ్యంలో ఇండ్లు, పింఛన్లు, రుణమాఫీ, విద్యుత్ రాయితీ, సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం రేషన్ కార్డులతో సహా అన్ని రకాలైన ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ అందజేస్తామని ఎమ్మెల్యే కార్యకర్తలకు భరోసా కల్పించారు గతంలోఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కేవలం %దీ=్రా% కార్యకర్తలకు నాయకుకు మాత్రమే వేదికగా ఉండేదని నేడు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో ప్రజలందరూ స్వేచ్ఛగా క్యాంపు కార్యాలయానికి వచ్చి వెళ్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నే విజయడంక మోగిస్తుందని ఇందులో ఎటువంటి సందేహం లేదని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు ఆయన నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలకు సంబంధించిన 592 మంది ముఖ్యమంత్రి సహాయనిధి లబ్దిదారులకు చెక్కులను అందజేశారు కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెబ్బేరు, శ్రీరంగాపురం, పెద్దమందడి, ఖిల్లా గణపురం, వనపర్తి, రేవల్లి, గోపాల్పేట, ఏదుల మండలాల నాయకులు గ్రామాల నాయకులు లబ్ధిదారులు కార్యకర్తలు పాల్గొన్నారు

## శ్రీనివాస్ గౌడ్ పై కుట్రలు

(మొదటిపేజీ తరువాయి)

కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువస్తామన్నారు. కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవి, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, సీనియర్ నాయకులు శివరాజ్, మల్లు నర్సింహా రెడ్డి, ఆంజనేయులు, దేవేందర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, జంబులయ్య, రాఘవేందర్, నవకాంత్, అహ్మదుద్దిన్, ఇమ్రాన్, పాల సతీష్, సుధాకర్ పాల్గొన్నారు.

## మూలమలుపుల వద్ద చెట్లను తొలగించిన పోలీస్ వెంకోజి



**వెల్దండ. మేజర్ న్యూస్.** మండల పరిధిలోని కొట్ర గ్రామానికి వెళ్లే దారిలో మూలమ లుపుల వద్ద ఏపుగా పెరిగిన మొక్కలను గ్రామానికి చెందిన పోలీస్ వెంకోజి గురువారం తొలగించారు. ప్రధానంగా రఘుపతిరావు వ్యవసాయ బావి మూలమలుపు వద్ద తరచూ ప్రమాదాలు చోటుచేసుకున్న నేపథ్యంలో పోలీసు వెంకీజీ గురువారం స్వచ్ఛందంగా సొంత డబ్బులు వేచించి జెసిబి సహాయంతో చెట్లను దగ్గరుండి తొలగించడంతోపాటు రోడ్డుకు ఇరువైపులా చదును చేశారు. సమాజ స్పృహతో రోడ్డుకిరువైపులా మూలమలుపు వద్ద ఉన్న చెట్లను తొలగించిన పోలీస్ వెంకోజిని గ్రామస్తులు వాహనదారులు అభినందించడంతో పాటు కృతజ్ఞతలు తెలిపారు

## నూతన ఓటర్ల నమోదు అవగాహన కార్యక్రమం



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ అటానమస్ కళాశాల మహబూబ్ నగర్ నం దు శుక్రవారం భారత ఎన్నికల సంఘం ఆదే శాల ననుసరించి కళాశాల ఎలక్ట్రోరల్ క్లబ్ ఆధ్వర్యంలో 18 సంవత్సరములు నిండిన విద్యార్థులను నూతన ఓటర్లుగా నమోదు చేసుకోవడం గురించి కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య ప్రభుత్వ నిర్మాణంలో ఓటర్ల పాత్ర చాలా ముఖ్యమని చదువుతున్న విద్యార్థులు తప్పనిసరిగా నూతన ఓటర్లుగా నమోదు చేసుకోవాలని సూచించారు ఎలక్ట్రోరల్ క్లబ్ కన్వీనర్ ఎం మద్దిలేటి, అధ్యాపకులు హిమనేల, కేశవర్ధన్ గౌడ్ రెవెన్యూ డిపార్ట్మెంట్ నుండి సునీల్, మధు పాల్గొన్నారు.

# 8న బీసీ కమిషన్ ద్వారా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఫిర్యాదుల స్వీకరణ : జిల్లా కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వెనుకబడిన తరగతుల కులాల అభివృద్ధి, సామాజిక రాజకీయ, ఆర్థిక విశ్లేషణ చేసేందుకు రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ నేతృత్వంలో నవంబర్ 8వ తేదీన మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం కానున్నట్లు జిల్లా కలెక్టర్ నెడొక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా (మహబూబ్ నగర్, వనపర్తి, నాగర్ కర్నూల్, నారాయణపేట, గద్వాల) జిల్లా ప్రజలు బి.సి. కమీషన్ చైర్మన్, బృందం సభ్యులకు నమోదిత లేదా నమోదు కానీ అసోషియేషన్లు, సంఘాల ప్రతినిధులు వారికి అవసరమైన రిజర్వేషన్ దామాషాను, వాదనలను, ఆక్షేపణలు లేదా సలహాలు, అభిప్రాయాలను తెలియజేయాలని సూచించారు.బి.సి లకు స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్లు, దామాశాను క్షేత్రస్థాయిలో ఆయా సంఘాల నుండి స్వయంగా తెలుసుకునేందుకు బి. సి కమిషన్ బృందం అక్టోబర్, 28 నుండి నవంబర్ 13 వరకు రాష్ట్రంలోని ఆయా ఉమ్మడి జిల్లాలలో పర్యటించి సమాచారం సేకరిస్తుందనీ అందులో భాగంగా నవంబర్ 8న మహబూబ్ నగర్ జిల్లాలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. వనపర్తి జిల్లాలోని వివిధ సామాజిక వర్గాల వారు, ప్రజా ప్రతినిధులు, ఆసక్తికలవారు తమ అభిప్రాయాలను వ్రాత పూర్వకముగా బి.సి. కమీషన్ బృందానికి అందజేయవచ్చును. అభ్యర్ధనతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన పార్మాట్ ను పూరించి (6) సెట్లను మహబూబ్ నగర్ కలెక్టరేట్ లో బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులకు తమ తమ అభిప్రాయాలను తెలియజేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. మరిన్ని వివరాల కొరకు http://www.telangana.gov.in వెబ్ సైట్ ను శోధించవచ్చు.

# శ్రీ ఉమామహేశ్వరాలయంలో వైభవంగా దీపావళి అమావాస్య వేడుకలు



**మక్తల్ మేజర్ న్యూస్** పట్టణంలోని ఆజాద్ నగర్ లో వెలిసిన శ్రీఉమామహేశ్వరాలయం నందు దీపావళి అమావాస్య వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయ అర్చకులు సిద్ధరామయ్య స్వామి ఆధ్వర్యంలో తెల్లవారుజామున 4:30 గంటలకు స్వామివారికి మహన్యాసపూర్వక అభిషేకం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారి అభిషేకాలు చేయించి మొక్కులు చెల్లించుకున్నారు .అనంతరం స్వామి వారికి ప్రత్యేక అలంకరణ గావించారు .అమావాస్య సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భజన కార్యక్రమం చేపట్టారు .మధ్యాహ్నం మహామంగళ హారతి అనంతరం దివంగత ఆదినారాయణ విశ్రాంత ఉపాధ్యాయులు జ్ఞాపకార్థం పి.పంష్పావతి ,నాగరాజు కుటుంబ సభ్యులు అన్నదాత కర్తలుగా వ్యవహరించి భక్తులకు అన్నదానం చేపట్టారు. పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించి తరించారు .ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బి.ఆంజనేయులు సూర్య, చిన్న కృష్ణయ్య ,బి.శ్రీనివాసులు, పోలెపల్లి అనంత కుమార్,నారాయణ రెడ్డి ,సివి. ప్రవీణ్, వాకిటి అంజయ్య ,బి.నాగరాజు,గుడిగండ్ల శ్రీనివాసరెడ్డి ,అభిలాష్ ,నాని, రవి,తిప్పిరెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం రెండవ జిల్లా మహాసభలు విజయవంతం చేయాలి



**నారాయణపేట మేజర్ న్యూస్:** ఇంటింటి ప్రచారం నిర్వహించిన సిపిఎం నేతలు రేపు ఎల్లుండి మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో జరిగే సిపిఎం పార్టీ జిల్లా రెండో మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండమీది బాల్ రామ్ నారాయణపేట మండల కార్యదర్శి బాలప్ప ప్రజలను కోరారు. గురువారం రోజు నారాయణపేట మండల పరిధిలోని బొమ్మను పాడు, బండగొండ గ్రామాలలో విస్తృతంగా పర్యటిస్తూ ఇంటింటి ప్రచారం చేసారు. ప్రజలతో కలుస్తూ సిపిఎం పార్టీ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. మూడు సంవత్సరాలకొకసారి జరిగే పార్టీ మహాసభలు ఎంతో ముఖ్యమైనవని తెలియజేశారు. మహాసభలే సీపీఎం పార్టీ రానున్న మూడు సంవత్సరాల దిశ నిర్దేశాన్నీ చేస్తాయని తెలిపారు. మొదటి రోజు గొప్ప బహిరంగ సభ ఉంటుందన్నారు,ఈ భహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్ సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ ముఖ్య అతిథులుగా హాజరుకానునట్లు వారు తెలిపారు. కావున సభల కు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు సిపిఎం జిల్లా నాయకులు బొమ్మన్ పాడు బాల్ రామ్, గుండెగారి దస్తప్ప మాట్లాడుతూ నీతిగా నిజాయితీగా నికరంగా ప్రజల కోసం పనిచేస్తున్న సిపిఎం పార్టీ మహాసభలో విజయవంతం ప్రజలు మద్దతుగా ఉండాలని కోరారు. నారాయణపేట కోడంగల్ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టాలని కోటకొండ అప్పక్ పల్లి డబల్ లైన్ రోడ్డును త్వరత గతిన పూర్తి చేయాలని కోటకొండ గ్రామమును మండల కేంద్రముగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కార్యకర్తలు హనుమంతు వెంకటేష్ ఒగ్గు బాలప్ప కళ్యాణ్ ఆనంద్ రాములు అబ్దుల్ బండగొండ గ్రామంలో తిరుపతి రాజు మాసప్ప దస్తప్ప తదితరులు పాల్గొన్నారు

# కొత్తకోట మండలం వడ్డేవాటలో పర్యటించిన కలెక్టర్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** నవంబర్ 6 నుంచి చేపట్టబోయే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం ఎన్యుమరేషన్ బ్లాక్ ల గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.శుక్రవారం కొత్తకోట మండల పరిధిలోని వడ్డేవాట గ్రామం, కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలోనీ 14 వ వార్డ్ లో పర్యటించి ఎన్యుమరేషన్ బ్లాక్ ల గుర్తింపు ప్రక్రియను పరిశీలన చేశారు వడ్డేవాట గ్రామంలో ఎన్యుమేరేషన్ బ్లాక్స్ గుర్తించిన విధానాన్ని గ్రామ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. హౌస్ లిస్టింగ్ ఫారం ఏవిధంగా నింపుతున్నారని పరిశీలన చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 6 నుంచి చేపట్టబోయే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం ఎన్యుమరేటర్లు సహా క్షేత్ర స్థాయి సిబ్బంది పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలన్నారు. ఎన్యుమరేషన్ బ్లాక్ ల గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. అచల గురు ఆశ్రమంలో కామన్ హాల్ పరిశీలన కొత్తకోట శివారులోని అచల గురు యోగ ఆశ్రమంలో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన కామన్ హాల్ ను కలెక్టర్ పరిశీలించారు జడ్పీ డిప్యూటీ సీఈఓ రామ మహేశ్వర్, కొత్తకోట ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, ఎంపిడివో చెన్నమ్మ, మునిసిపల్ కమిషనర్, క్షేత్ర స్థాయి సిబ్బంది, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఇళ్ల జాబితా రూపకల్పన ప్రక్రియ పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్



**మహబూబ్ నగర్, (భూత్పూర్,మూసాపేట), మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణకై ప్రభుత్వం ఈ నెల 6 వ తేదీ నుండి ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను జిల్లాలో పక్కాగా నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి ఆయా నివాస ప్రాంతాలలో ఇళ్ల జాబితాల రూపకల్పన ప్రక్రియ శుక్రవారం ప్రారంభమవగా, జిల్లా కలెక్టర్ భూత్పూర్ మున్సిపాలిటీ 9 వ వార్డ్ లో,భూత్పూర్ మండలం శేరిపల్లి గ్రామంలో, మూసాపేట మండలం పొల్క%శీ% పల్లి గ్రామం లో క్షేత్రస్థాయి సందర్శన జరిపి ఈ ప్రక్రియను నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు.భూత్పూర్ మున్సిపాలిటీ 9 వ వార్డ్ లో, భూత్పూర్ మండలం శేరిపల్లి గ్రామంలో, మూసాపేట మండలం పొల్క%శీ% పల్లి గ్రామం లోఅధికారులు ,సిబ్బంది ఇళ్ల జాబితా రూపకల్పన కోసం చేపడుతున్న చర్యలు, పాటిస్తున్న పద్ధతులను కలెక్టర్ పరిశీలన జరిపారు. ఇళ్లకు సర్వేకు సంబంధించిన స్టిక్కర్లను అతికిస్తూ, వాటిపై నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించిన కలెక్టర్, అధికారులకు కీలక సూచనలు చేశారు. ఏ ఒక్క నివాస గృహం సైతం మినహాయించబడకుండా పక్కా పరిశీలనతో హౌస్ లిస్టింగ్ చేయాలని, ఎలాంటి గందరగోళానికి తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. ముఖ్యంగా మున్సిపల్ పట్టణాల పరిధిలో ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. సర్వే కోసం ఎన్యుమరేషన్ బ్లాక్ లోని ప్రతి ఇంటికి క్రమానుగత సంఖ్యను కేటాయించాలని, ఇళ్ల జాబితా పక్కాగా రూపొందితే సర్వే సమగ్రంగా చేపట్టబడుతుందని అన్నారు. నిర్దేశిత సర్వే ప్రణాళికను అనుసరిస్తూ మూడు రోజుల్లోపు హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఎక్కడ కూడా డూప్లికేషన్ లేకుండా హౌస్ లిస్టింగ్ చేయాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ జిల్లాలో సర్వే ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ నెల 06 వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఇంటింటి సమగ్ర సర్వే ప్రక్రియపై ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. కలెక్టర్ వెంట భూత్పూర్ మండల ప్రత్యేక అధికారి,ఉద్యాన శాఖ డి.డి. వేణు గోపాల్,ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ శంకర్,మండల సిబ్బంది తదితరులు ఉన్నారు

## క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత




**అచ్చంపేట మేజర్‌న్యూస్ :** అచ్చంపేట డివిజన్ అధ్యక్షులు పెద్ది మురళి క్లాస్మెట్ల ఆధ్వర్యంలో దివ్యాంగులైన జంటకు ఆర్థిక సహాయం అందజేశామని క్లాస్మేట్ క్లబ్ అచ్చంపేట డివిజన్ అధ్యక్షులు పెద్ది మురళి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగులైన వినుకొండ గ్రామానికి చెందిన రంగయ్య లక్ష్మి ఒక జంట కనపడటంతో వారితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి ఒక కూతురు ఒక కుమారుడు ఉన్నారని చాలా నిరుపేద కుటుంబమని పాటలు పాడుతూ వాళ్ల జీవితం కొనసాగిస్తున్నామని తెలిపారు శ్రీశైలం దర్శనం అనంతరం వినుకొండకు తిరుగు ప్రయాణంలో అచ్చంపేట పట్టణంలో రాత్రివేళ ఆర్టీసీ ప్రాంగణంలో కనిపించడంతో వారికి అల్పాహారం బ్రెడ్ తినిపించి ఆర్థిక సహాయం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లాస్మేట్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఓరుగంటి సాయి ప్రసాద్ కోశాధికారి కొట్ట రమేష్ రాష్ట్ర బాధ్యులు బంధం పరమేశ్వర ప్రసాద్ జిల్లా బాధ్యులు గోపాల్ నాయక్ , వాసవి క్లబ్ జోన్ చైర్మన్ పోలా సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## నేడు కుల గణన పై సమావేశం

**అచ్చంపేట మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న సమగ్ర సామాజిక ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కులాల సర్వేపై చర్చించేందుకు కుల గణన పై నేడు శనివారం అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మధ్యాహ్నం 1గంటకు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సమక్షంలో సమావేశం సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి కార్యక్రమానికి అచ్చంపేట నియోజకవర్గం పరిధిలో ప్రజా ప్రతినిధులు,ఛైర్మన్ లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్‌లు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, సింగిల్ విండో అధ్యక్షులు, డైరెక్టర్‌లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, వివిధ పాలక మండళ్ల డైరెక్టర్లు,పార్టీ సీనియర్ నాయకులు,పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు, అందరు విధిగా కులగణన సమావేశానికి పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## బాధిత కుటుంబ సభ్యులకు సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**కొత్తకోట మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే జిఎంఆర్ సహకారంతో సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న 1వ వార్డుకు చెందిన రాజేశ్వర్ కి కొత్తకోట స్థానిక కాంగ్రెస్ నాయకులు గడ్డం రవీందర్ రెడ్డి, మందడి సుదర్శన్, సంద వెంకటేష్ బాధిత మహిళల కుటుంబీకులకు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తూ సీఎం సహా నిధి ద్వారా ఆదుకుంటుందని అన్నారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధిని పురస్కరించుకొని ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఇందిరమ్మ పాలన కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గడ్డం రవీందర్ రెడ్డి, మందడి సుదర్శన్, సంద వెంకటేష్ బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే జన్మదిన సందర్బంగా శ్రీశ్రీశ్రీ గంగ భవాని మాత దేవాలయంలో ప్రతేక పూజలు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలోని వాకిటి శ్రీహరి ముదిరాజ్ మక్తల్ ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ గంగ భవాని మాత దేవాలయం లో నీరటి నర్సిములు నాయుడు ముదిరాజ్ నారాయణపేట జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు ధన్వాడ మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఆయురారోగ్యములతో అష్టైశ్వర్యములతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో మరి ఎన్నెన్నో జరుపుకోవాలని అమ్మ వారికీ పూజలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీరటి రామచంద్రయ్య మార్కెట్ కమిటి డైరెక్టర్, నీరటి నారాయణ, నీరటి వెంకటయ్య, వెంకటేష్ సిపిఎం నాయకులు, ముత్యం రాములు, అద్దాల కశిమన్న,అచ్చిబాబు, మాణిక్యాల శ్రీనివాసులు, రెహమాన్ ఖాన్, నాగి రెడ్డి, పులిమామిడి రాములు, బి.రాజు,గువ్వలపల్లి కొండయ్య, మోదంపురం ఆంజనేయులు, విష్ణు, గువ్వలపల్లి రాములు, సంద బాల్ రాజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇథనాల్ ఫ్యాక్టరీని ఎత్తివేయకపోతే తీవ్ర ప్రజాగ్రహం చవిచూడాలి

### - అలంపూర్ గ్రామాలకు ముప్పు - ప్రజలు వివిధ రోగాల బారిన పడే ప్రమాదం

### - ఫ్యాక్టరీ మురుగునీరు నదిలో కలిపితే ప్రజలకు పెను ప్రమాదం - బీజేపీ జిల్లా అధ్యక్షులు %హా%.రామచంద్రారెడ్డి



**అలంపూర్ మేజర్ న్యూస్ :** రీజనల్ ఫ్యాక్టరీ ఎత్తివేయకపోతే తీవ్ర ప్రజాగ్రహం చవి చూడాల్సి వస్తుందని జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి అధ్యక్షులు రామచంద్ర రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో నిర్మించబోయే ఇథనాల్ ఫ్యాక్టరీ దుష్పరిణామాలు భవిష్యత్ తరాలను నాశనం చేస్తాయన్నారు .అయినప్పటికీ అధికారులకు లంచాలు ఇచ్చి, తప్పుదోవ పట్టించి వ్యవసాయ యోగ్యమైన భూముల్లో ఫ్యాక్టరీ తెచ్చుకున్నారని తెలిపారు .ఇక్కడున్నవి చక్కటి నల్ల రేగడి భూములు. చిన్నధన్వాడకు, పెద్ద ధన్వాడకు కిలోమీటర్, రెండు కిలోమీటర్ల రేడియస్‌లోనే ఉన్నాయని జనావాసాల మధ్య ఫ్యాక్టరీ వేయడం పర్యావరణానికి వ్యతిరేకం. మనుషుల సంచారం, జంతుజీవజాలం లేనిచోట ఈ ఫ్యాక్టరీలను వేసుకోవాలన్నారు. 20 కిలోమీటర్ల రేడియస్‌లో ఎలాంటి ఊర్లు ఉండకూడదని, ప్రస్తుతం ఇక్కడి ఊర్లన్నీ తుంగభద్ర నీటిపై ఆధారపడ్డాయని తెలిపారు .కింద తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం నీళ్లు కూడా లేకుండా పోతాయని ఫ్యాక్టరీ ఏర్పాటైతే మనుషులకు కాన్సర్, ఊపిరితిత్తులు పాడావుతావి, చర్మరోగాలు, సంతానలేమి, జెన్యూపరమైన రోగాలు, వచ్చే పరిస్థితి ఉందని తెలిపారు. అదేవిధంగా ఫ్యాక్టరీ నుంచి వెలువడే వ్యర్థాలు తుంగభద్రలో కలిపితే పది, పదిహేను పల్లెల్లో తాగునీరు దొరకదని,ప్రధానంగా అలంపూర్ పరివాహక ప్రాంతాల్లో కూడా పదుల సంఖ్యల్లో గ్రామాలకు తుంగభద్ర నుంచి తాగునీరు అందుతోంది. సుంకేశుల వద్ద కెసి కెనాల్‌లోనూ ఈ వ్యర్థాలు కలిపే అవకాశముంది. ఈ కెసి కెనాల్ వాటర్‌ను డ్రికింగ్ వాటర్‌గా చాలాచోట్ల వినియోగిస్తున్నారని జలశయాలు కూడా నింపుకుంటున్నారని, తెలంగాణతో పాటు కర్నూల్, కడప ఈ రెండు జిల్లాలకు కూడా ఫ్యాక్టరీ వల్ల ప్రమాదం ఉంటుందన్నారు. తుంగభద్ర కృష్ణ నదికి ఉపనది. సంగమేశ్వర వద్ద తుంగభద్ర నీళ్లు కూడా కృష్ణా నదిలో కలిసి పోతాయని. దీంతో మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలోని చాలా ప్రాంతాల్లో నీటి కలుషితం ఏర్పడుతుందని. రాబోయే రోజుల్లో సమాజం మొత్తం సోలార్ వైపు వెళ్లే అవకాశాలు ఉన్నాయని,దీంతో పెట్రోల్, డీజీల్ వినియోగాలు కూడా తగ్గిపోతాయని. ఇలాంటి పరిస్థితుల్లో ఇథనాల్ ఫ్యాక్టరీ వల్ల దేశానికిగానీ, ప్రజలకుగానీ ఎలాంటి ఉపయోగం ఉండదు అన్నారు. ఫ్యాక్టరీ ప్రారంభ దశలో ఉంది కాబట్టి పూర్తిగా నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడి నుంచి ఎత్తివేయాలి. లేకపోతే తీవ్ర ప్రజాగ్రహాన్ని చవి చూడవలసి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు ఉన్నారు

# బీసీఏతోనే మత్స్యకారులకు న్యాయమైన రిజర్వేషన్ ఫలాలు

### - జిల్లా మత్స్యకార సహకార సంఘం ఉపాధ్యక్షుడు తుమ్మల ఆల్లోజీ



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** మత్స్యకారులను బీసీడీ నుంచి తొలిగించి బీసీఏలో చేర్చితేనే న్యాయమైన రిజర్వేషన్ ఫలాలను పొందవచ్చని మత్స్యకార సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తుమ్మల అల్లోజీ ఉన్నారు. మండల కేంద్రంలోని మత్స్యకార సహకార సంఘం భవనంలో గురువారం వ త్స్యకారులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుటుంబ సర్వేతో పాటు కుల గణన చేపడుతుందని అన్నారు. సర్వే నమూనాలో మత్స్యకారుల వివరాల నమోదుకు ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేసి వివరాలు సేకరించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముదిరాజులను బీసీడీ నుంచి బీసీఏకు మార్చినట్లే మార్చి ఏమార్చాడని విమర్శించారు. తద్వారా మరింత నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉండి సామాజికంగా, ఆర్థికంగా ఎంతో వెనబడి ఉన్న ముదిరాజులను బీసీఏలో చేర్చి రాబోయ్యే తరాలకు మేలు చేయాలని ప్రభుత్వాని కోరారు. 10 శాతం ఈబీసీ రిజర్వేషన్ అమలుతో బీసీ రిజర్వేషన్లో ఉన్న ముదిరాజులకు విద్య, ఉద్యోగ అవకాశాలు మరింత మృగ్యం కాగా ఓసీ క్యాటగిరిలో ఉండి పేదలుగా నమోదు చేసుకొని అవకాశాలను అం దిపుచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్యకారులను వెంటనే బీసీఏలో చేర్చి న్యాయం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపట్టేందుకు సిద్ధంగా కావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యకార సహకార సంఘం డైరెక్టర్ మంజుల రాములు, బావాజిపల్లి మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడు బాలస్వామి, కంపిండ్ల పర్వతాలు, కంపిండ్ల శ్రీశైలం, చిరంజీవి, నరసింహ, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## ఉక్కుమనిషి పటేల్ ఆశయాలను కొనసాగిద్దాం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జాతీయ సమైక్యత వాది ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను కొనసాగిద్దాం అని బిజెపి నాయకులు అన్నారుగురువారం బిజెపి జిల్లా కార్యాలయంలో జాతీయ సమగ్రత దినోత్సవం పురస్కరించుకొని వల్లభాయ్ పటేల్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించి నివాళు లు అర్పించారు. పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షుడు సత్య యాదవ్ పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ మాజీ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దృఢమైన వైఖరి వల్లనే ఆనాటి హైదరాబాద్ స్టేట్ తో పాటు జునాగఢ్ సంస్థానాలు దేశంలో విలీనం అయ్యాయని అన్నారు. మొన్నటి వరకు ఎదపై కుంపటిలా రగులుకున్న కాశ్మీర్ సంస్థానం నాటి ప్రధాని మెతక వైఖరి వల్లే 370 ఆర్టికల్ వల్ల జమ్మూ కాశ్మీర్ లోని హిందువులు బాధపడాల్సి వచ్చిందని వివరించారు. ఒకవేళ హైదరాబాద్ స్టేట్ సమస్య కూడా సర్దార్ పటేల్ చేతికి రాకుండా ఉండి ఉంటే మనము కూడా ఈనాటి వరకు హిందువులుగా ఉండే అవకాశం ఉండేది కాదని అన్నారు. ఏమైనాప్పటికీ నిజాం రాజ్యంలో ప్రైవేట్ సైన్యమైన కాశీం రజ్వి బాధల నుండి మనల్ని బయటకేసిన ఘనత కేవలం ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ కే ఘనత దక్కిందన్నారు. వారి ఆశయాలను కొనసాగించి జాతీయ సమైక్యత కోసం ఈ రోజును జాతీయ సమగ్రత దినోత్సవం గా దేశవ్యాప్తంగా నిర్వహించుకుంటున్నారని తెలిపారు. దేశాన్ని కలిపి ఉంచడంలో జాతీయ సమైక్యత అవసరం ఎంతైనా ఉందని వారి ఆశలను భారతీయ జనతా పార్టీ కార్యకర్తలుగా జాతీయవాదులుగా మనం కొనసాగించవలసిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి అప్పిరెడ్డిపల్లి రాము, మాజీ కౌన్సిలర్ గోపాల్ యాదవ్ ఇనాందార్ సైదప్ప ,జంగం శేఖర్, విజయ ప్రకాష్ పరిగి శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ ఎం రమేష్ హనుమంతరావు నర్సింగ్ రావు నామాజీ పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్పీల పెండింగ్ విత్తనాలు వెంటనే చెల్లించాలి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** తెలంగాణ మెప్మా రిసోర్స్ పర్సన్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆర్పిల సమస్యలు పరిష్కరించాలని వనపర్తి మర్రికుంట నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది .ఈ ధర్నాను ఉద్దేశించి తెలంగాణ మెప్మా రిసోర్స్ పర్సన్స్ యూనియన్( సిఐటియు అనుబంధం) జిల్లా అధ్యక్షులు పుట్ట ఆంజనే యులు, యూనియన్ జిల్లా అధ్యక్షులు సరస్వతి, జిల్లా కార్యదర్శి లావణ్య ,సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏం. రాజు మాట్లాడుతూ ఆర్పీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని ,అధికారుల వేధింపులు, రాజకీయ వేధింపులు ఆపాలని, గత ఐదు నెలలుగా బకాయి పడ్డ వేతనాలు వెంటనే చెల్లించాలని, సమాఖ్య అకౌంట్లో జీతాలు వేయకుండా నేరుగా ఆర్పీల వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్ లో వేతనాలు వేయాలని, మున్సిపల్ కార్మికులకు వేతనాలు ఇస్తున్నట్లుగా జీవో నెంబర్ 60 ప్రకారము ఆర్ పి లకు వేతనాలుయూ ఇవ్వాలని, గుర్తింపు కార్డులు పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా ఒకే డ్రెస్ కోడ్ ఇవ్వాలని తదితర సమస్యలపై ఆందోళన చేస్తున్నామని ధర్నాను ఉద్దేశించి మాట్లాడారు .అనంతరం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. కలెక్టర్ ను సమాఖ్య అకౌంట్లో కాకుండా బ్యాంకు వ్యక్తిగత అకౌంట్లో వేతనాలు వేసేందుకు చర్యలు తీసుకోవాలని అడగడం జరిగింది. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ తప్పక నేను ప్రయత్నం చేస్తానని వ్యక్తిగత అకౌంట్లో వేయిస్తానని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కే. సునీత, సిఐటి యు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ ,ఆర్పీ యూనియన్ జిల్లా నాయకులు వేణుగోపాల్, కురుమూర్తి ,మంజుల ,సంగీత, రేణుక నాగేష్ జలజ వేణు మాధవి ఖాజా తదితరులు పాల్గొన్నారు

## గిరిజన తాండ పంచాయతీ సిబ్బందికి దీపావళి కానుకలు



**బిజినపల్లి మేజర్ న్యూస్:** గిరిజన తాండల పరిశు భ్రతకు పాటుప డుతున్న పంచా యతీ వర్కర్లకు దీపావళి పండుగకు నూతన బట్టలు, స్వీట్లు, నిత్యావసర వస్తువులు, ఇతర సామాగ్రి అందజేసినట్లు మండల గిరిజన నాయకుడు ముడావత్ గోవిందు నాయక్ తెలిపారు. మండలంలోని చిన్నపేరు తాండ, మీట్యాతాండ పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ వర్కర్లకు ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు చిన్నయ్య, అశోక్‌తో కలిసి అందజేసినట్లు తెలిపారు. పంచాయతీల పరిశుభ్రతకు పాటుపడే వర్కర్లకు చిన్న చిన్న ప్రోత్సహకాలను అందజేసి మనోధైర్యం కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. ఆయన వెంట చంద్రునాయక్, గోపాల్ నాయక్, శ్రీనునాయక్, మిటియా నాయక్ తదితరులు ఉన్నారు.

## క్రీడలలో గెలుపు ఓటమి సమానంగా చూడాలి : మండల విద్యాధికారి వెంకట్ జీ



**కోయిల్‌కొండ మేజర్ న్యూస్:** విద్యార్థులు క్రీడలను గెలుపు ఓటమి సమానంగా చూసినప్పుడే విద్యార్థులు ఉత్సాహంగా ఉంటారని మండల విద్యాధికారి వెంకట్ జీ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్లో ఉమ్మడి జిల్లా కోకో టోర్నమెంట్ విద్యార్థుల సెలక్షన్ పోటీలను నిర్వహించారు. కోకో టోర్నమెంట్ కార్యక్రమానికి పలువురు హాజరై ప్రారంభించి, ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలియజేశారు. చదువుతోపాటు క్రీడల్లో ప్రతిభ చూపినప్పుడే సమాజంలో గుర్తింపు లభిస్తుందని తెలిపారు. జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయి కొకో పోటీలో ప్రతిభ చూపాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విద్యాసాగర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండలాఅధ్యక్షులు రవి,మాజీ ఎంపిటిసి యాదవ్ కుమార్, ఉపాధ్యాయులు రాములు, మొగులయ్య , గోపాల్ నాయక్, శ్రీనివాస రెడ్డి, పీటీలు మొగులయ్య, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులలో ఉచిత చేప పిల్లలు వదిలిన కాంగ్రెస్ నాయకులు



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండలంలోని అజ్జకొల్లు గ్రామంలో బెండలమ్మ చెరువులో జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం వనపర్తి, కొత్తకోట మరియు మదనాపురం, మండల, కాంగ్రెస్ నాయకులు, మత్స్యకారులతో కలిసి 90.000 చేప పిల్లలను, బెండలమ్మ చెరువులో రామన్ పాడ్ డ్యామ్‌లో 1.50.000వదిలారు. ముదిరాజ్ నాయకులు మత్స్య కారులు ఆనందం వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ పల్లెపాగా ప్రశాంత్, సిడిసి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి మత్స్య పారిశ్రామిక సహాకార సంఘం వనపర్తి జిల్లా డైరెక్టర్ సంద రంగస్వామి కార్యదర్శి వెంకట్ స్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ, అజ్జకొల్లు మాజీ సర్పంచ్ బ్రహ్మమ్మ సత్యం, మండల నాయకులు కృష్ణవర్ధన్ రెడ్డి, వడ్డెకృష్ణ, జగదీశ్, సింగిల్ విండో డైరెక్టర్ కుర్వ నర్సింహులు,మహాదేవ్ గౌడ్, సాయిబాబా,మహేందర్ నాయుడు , బ్రహ్మయ్య చారి, అజ్జుకొల్లు సొసైటీ అధ్యక్షులు శ్రీను, తిరుపతయ్య, పరుశరాములు,మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాస్కెట్బాల్ పోటీలకు కొండాపురం గురుకులం విద్యార్థి



**ధన్వాడ మేజర్‌న్యూస్:** స్థానిక కొండాపూర్‌గిరిజన ఇంటర్మీడియట్ చదువుతున్న సిద్ధార్థ ఈనెల 2 నుండి 5 వరకు థాంక్యూ మహబూబాబాద్ జిల్లాలో జరిగే 68వ రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడా సమైక్య అండర్ 17 ఇయర్స్ బాలబాలికల పోటీలలో ఉమ్మడి మహబూబ్నగర్ జట్టు తరపున పాల్గొంటున్నారని ప్రిన్సిపాల్ రాజారాం పిడి డా .రామ్మోహన్ గౌడ్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు ఈ ఎంపిక పట్ల పాఠశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ సాంబ నాయక్ పి ఈ టి ఆంజనేయులు ఉపాధ్యాయులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## చరిత్రకు నిలువుటద్దం సూర్య 18వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

### - నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉల్లంగొడ్ల రాజు



**లింగాల, మేజర్ న్యూస్ :** ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధులుగా నిలిచే పత్రికా రంగంలో అడుగిడుతూ నూతన వరవడిని సృష్టిస్తూ ప్రజల గొంతుకగా నిలుస్తూ అనతి కాలంలోనే సామాన్య ప్రజలకు సూర్య దినపత్రిక చేరువైందని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మండల కాంగ్రెస్ నాయకులు ఉల్లంగొండ్ల రాజు అన్నారు. ఇటీవల విడుదల చేసిన సూర్య దినపత్రిక 18వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక పట్ల గ్రామాలలో విశేష స్పందన లభిస్తున్నది. దీపావళి పర్వదినం పురస్కరించుకొని పంపిణీ చేసిన సూర్య వార్షికోత్సవ ప్రత్యేక సంచికలోని విశేషాలను చదివి తెలుసు కోవడానికి పాఠకులు ఆసక్తి కనబరిచారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ అక్షరమే ఆయుధంగా జనాలకు చైతన్య పరుస్తూ సమాజ నిర్మాణానికి మూలస్తంభంగా నిలుస్తూ నిరంతరం శ్రమిస్తూ సూర్య 18వ వసంతం లోకి సూర్య దినపత్రిక అడుగిడడం హర్షణీయమని అన్నారు. పత్రికారంగా సేవలు వెలకట్టలేవని అన్నారు. ఒక విధమైన సంస్కరణ కోసం ప్రజలను ప్రభావితం చేయడానికి వార్త పత్రికలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని అన్నారు. నలుమూలల నుండి అసాధారణ విషయాలను తెలియజేసి సాధారణ ప్రజల దైనందిక జీవితంలో సూర్య పత్రిక ఒక భాగమైందనని అన్నారు. ప్రభుత్వ విధానాలను ప్రభావితం చెయగలిగే విధంగా ప్రజాభిప్రాయాల ను రూపొందిస్తూ ప్రతిబింబముగా సూర్య దినపత్రిక నిలుస్తున్నదని అన్నారు. ఈ సంచికలో ప్రకటనలకే పరిమితం కాకుండా ఉమ్మడి పాలమూరు జిల్లాలోని వివిధ ప్రాంతాలలోని చారిత్రక అంశాలను,నేపథ్యాన్ని అదేవిధంగా అచ్చంపేట నియోజక వర్గంలోని నల్లమల్ల అటవీ ప్రకృతి అందాలతో పాటు పురాతన ఆలయాల నేపథ్యాలతో పాటు ధార్మిక విశేషాలు మరుగున పడకుండా భవిష్యత్ తరాలకు అందించుటకు ఈ ప్రత్యేక సంచిక దోహదపడుతుందని అన్నారు. నల్లమల అడవి ప్రాంతంలో పర్యాటక శోభ తీసుకురావడానికి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టినట్టు వెల్లడించారు.జంగిల్ సఫారీ ద్వారా ఆన్లైన్లో బుక్ చేసుకున్న పర్యాటకులకు నల్లమల ప్రకృతి సౌందర్యాలు చారిత్రాత్మకమైన ప్రదేశాలు తిలకించి వాటి విశేషాలు తెలుసుకోవడంతో పాటు మధురానుభూతి పొందవచ్చునని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు జ్ఞానేశ్వర్ రెడ్డి, లింగాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పూజారి వెంకటయ్య, కొత్తకుంటపల్లి మాజీ సర్పంచ్, సింగిల్ విండో డైరెక్టర్ బాలరాజు గౌడ్, మల్లయ్య, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరు షేక్ అలీ బాబా ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మెఘా రెడ్డి

### - ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించిన ముస్లిం మత పెద్దలు





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పెబ్బేరు మండల కేంద్రంలోని షేక్ ఆలీబాబా దర్గా ఉర్సు ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు ఉత్సవాలకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు గ్రామాలలో నిర్వహించే ఇలాంటి ఉత్సవాలు మతసామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని హిందూ ముస్లిం అని తేడా లేకుండా ప్రతి ఒక్కరూ పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేయడం వారి ఐక్యతను చాటుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మండల నాయకులతో ముస్లిం మత పెద్దలతో పలు అంశాలపై మాట్లాడారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తల మహా సమ్మేళనాన్ని విజయవంతం చేద్దాం

### - ధర్మ సమాజ్ పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వీరపాగ రామకృష్ణ మహారాజ్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మ సమాజ్ పార్టీ వనపర్తి జిల్లా కేంద్రంలో ఆ పార్టీ నిర్వహించిన విలేకరుల సమావేశం లో జిల్లా పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూఈ ఈనెల 3న జరగబోయే ధర్మ సమాజ్ పార్టీ (డి.ఎస్.పి)మొదటి మహాసమ్మేళనం సభను వేలాదిమంది కార్యకర్తలు బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలు తరలిరావాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం ప్లీనరీ కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది. విశారదన్ మహరాజ్ నాయకత్వంలో బీసీ ఎస్సీ ఎస్టీ పేద ప్రజల రాజ్య స్థాపన కై పార్టీ ఆవిర్భవించిన ధర్మ సమాజ్ పార్టీ ఒక సంవత్సరం పూర్తి చేసుకున్నందున, నవంబర్ 3వ తేదీన మొదటి ఆవిర్భావ మహా సమ్మేళనం జరుపుకుంటున్నామని, నాయకులకు,కార్యకర్తలకు, అభిమానులకు తెలియజేయడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమానికి, బీసీ,ఎస్సీ,ఎస్టీ,,డి.ఎఫ్.సి, రిలీజియన్ మైనారిటీ ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం, ఉపాధి, ఎకరం భూమి, ఇల్లు ప్రభుత్వమే కల్పించాలని డిమాండ్ చేస్తూ పార్టీ ఉద్యమా%శీ% చేయబోతుందని హితవు పలికారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర గడ్డమీద ప్రజల సమస్యలపై పోరాడుతున్న ఏకైక పార్టీ ధర్మ సమాజ్ పార్టీ మాత్రమే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు అశోక్ మహారాజ్, ఎల్లస్వామి, కురుమన్న, వివిధ మండలాల నాయకులు నాగరాజు, ఈశ్వర్, బలరాం, వున్నారు

## ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా పండ్లు బ్రెడ్లు పంపిణీ

### - రక్తదానం శిబిరం ప్రారంభించిన ఎస్సై సి కురుమయ్య





**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలో డాక్టర్ వాకిటి శ్రీహరి జన్మదినం సందర్భంగా నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ ఆధ్వర్యంలో నర్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు మరియు బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం నర్వ మండల పరిధిలోని పాతర్ చెడు గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి శిబిరాన్ని మహబూబ్నగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి రక్తదాన సిబ్బంది పిలుపుమేరకు నర్వ మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సి కురుమయ్య చేతుల మీదగా రక్తదాన శిబిరం ప్రారంభం చేయడం జరిగింది. అనంతరం ఇట్టి రక్తదాన శిబిరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు 30 మంది పైగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తం దానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చెన్నయ్య సాగర్ మాట్లాడుతూ మీరు చేసిన రక్తము ప్రాణాపాయ స్థితిలో ఉన్న ప్రతి ఒక్క మనిషికి ప్రాణం పోసి ఆ కుటుంబంలో సంతోషం నింపిన వారు అవుతారని అన్నారు. పరోశకార హృదయములతో మీరు చేసిన ఈ రక్తదానం ఎందరికో ఆదర్శ ప్రాధమైనదని, సమాజం పట్ల ప్రతి ఒక్కరికి సేవాభావము కలిగి ఉండాలని, మండల అధ్యక్షులు చెన్నయ్య సాగర్ కూడా రక్తం దానం చేయడం జరిగింది. అదేవిధంగా ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి అందరూ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి, రవీందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు శరణప్ప, ఎమ్మార్పీఎస్ కృష్ణయ్య, వివేకవర్ధన్ రెడ్డి, రామన్ గౌడ్, అయ్యప్ప రెడ్డి, బీసం రవికుమార్, సుదర్శన్ గౌడ్, బి వెంకటేష్, పాతర్చెడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్ మహేష్, వెంకటయ్య, శ్రీనివాసులు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టుకు నివాళులర్పించిన మాజీ సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి



**కొత్తకోట మేజర్ న్యూస్:** గత రెండు దశాబ్దాలుగా కొత్తకోట మండలంలో సేవలందించిన సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస్ చారి మరణం పట్ల మాజి సిడిసి చైర్మన్ బిసం చెన్నకేశవరెడ్డి, పట్టణ 13వ వార్డు ఇన్చార్జి నారమన్ అయ్యన్న బిఆర్ఎస్ బృందం సంతాపం తెలియజేస్తూ మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అందరికీ సుపరిచితుడు అయిన శ్రీనివాస్ చారి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం కన్నుమూశారని ఆయన లేని లోటు కుటుంబానికి తీర్చలేదని మనోవేదన వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యం అందించారు. పరమర్శించిన వారిలో మాజీ సిడిసి చైర్మన్ చెన్నకేశవరెడ్డి, 11వ వార్డ్ ఇంచార్జి నారమన్ అయ్యన్న, మాజీ మార్కెట్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## కాంప్రహేన్సివ్ ఫార్మసీస్ట్ పుస్తక ఆవిష్కరణ?

### - ఫార్మసీ ఉద్యోగ అభ్యర్థులకు ఈ బుక్కు ఎంతో ఉపయోగకరం : పియు వీసీ శ్రీనివాస్



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్ :** పాలమూరు విశ్వ విద్యాలయ ఫార్మసీ కాలేజీ విభాగాధిపతి డాక్టర్ ప్రభాకర్ రెడ్డి రచించిన ఏ కాంప్రహెన్సీవ్ హ్యాండ్ బుక్ ఫార్మసిస్ట్ గ్రేడ్ 2 ను వైస్ ఛాన్సర్ శ్రీనివాస్ రిజిస్ట్రార్‌తో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపకులపతి మాట్లాడుతూ, జర్నల్స్, బుక్స్ రాయడం ద్వారా యూనివర్సిటీ నాక్ గ్రేడ్ మెరుగుపడుతుందని, ఫార్మసి పూర్తి చేసిన విద్యార్థులకు ఇండస్ట్రీలోనే కాకుండా ప్రభుత్వ శాఖలలో వివిధ స్థాయిలో ఉద్యోగాలు ఉంటాయని అన్నారు. ఇటీవల ప్రభుత్వము ఫార్మసిస్ట్ గ్రేడ్ -2 లో 732 పోస్టుల కోసం నోటిఫికేషన్ విడుదల చేసిందని గుర్తు చేశారు .పోటీ పరీక్షల కోసం సన్నద్ధం అయ్యే అభ్యర్థుల కోసం లైబ్రరీ ఈ బుక్స్ ను అందుబాటులో ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, ఫార్మసి కాలేజ్ ప్రిన్సిపల్ డా నూర్జహాన్, విభాగాధిపతి డా ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ చిన్నదేవి డాక్టర్ ఈశ్వర్,డాక్టర్ సైలెస్ డా. సుజాత, డాక్టర్ రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతం చేయాలి : ఇన్చార్జి ఎంపీడీవో పద్మావతి



**అలంపూర్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతం చేయాలని ఆలంపూర్ ఇన్చార్జి ఎంపీడీవో పద్మావతి ఎనిమరైటర్లను ఆదేశించింది. శుక్రవారం రోజు ఆలంపూర్ మండల పరిధిలోని 14 గ్రామ పంచాయతీలలో ఎనిమరేటర్లు చేపడుతున్న కుటుంబ జాబితాను సిద్ధం చేసుకోవాలని అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కోనేరు బుక్కాపురం గ్రామపంచాయతీలను సందర్శించి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను చేపడుతున్న ఎనిమరేటర్ లను ఆమె పరిశీలించారు. ప్రతి ఇంటిని హౌస్ హెూల్డ్ జాబితా ప్రిపేర్ చేసుకోవాలని ఎక్కడ కూడా సిబ్బంది నిర్లక్ష్యం వహించరాదని ఎనిమరేటర్లకు ఆమె సూచించారు. 6. 11. 2024 ,నుండి 18 .11 .2024 ,వరకు సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు నూతన కమిటీనీ సన్మానించిన వివిధ పార్టీ నాయకులు



**మద్దూరు మేజర్ న్యూస్ :** ఉమ్మడి మద్దూరు మండలం లో ఇటీవల నూతనంగా ఎన్నుకోబడిన జర్నలిస్టుల కమిటీని శుక్రవారం ప్రెస్ క్లబ్ లో వివిధ పార్టీ నాయకులు షాలువతో సన్మానం చేశారు వారు మాట్లాడుతూ పాత్రికేయులు, ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండలాన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వెంకటయ్య, నాగిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ గోపాల్, నెల్లి రాములు, రాజు, వెంకటప్ప, సాయిలు, గోవిందు, పల్లేగడ్డ,వెంకటయ్య, సెండే పల్లి, శ్రీను, భీమ్షన్, మహిపాల్, శ్రీను, అంజి, రఘు చారి, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# బ్రతికి ఉన్న మనుషులను చంపే ఇథనాల్ కంపెనీలు మాకొద్దు

- కంపెనీని కాటికి పంపే దాకా నిద్రపోము అంటూ రచ్చబండ దగ్గర రచ్చ చేస్తున్న ప్రజలు
- ఇథనాల్ కంపెనీ నిలుపుదలకు గ్రామ గ్రామాన ఉవ్వెత్తున ఎగసిపడుతున్న నిరసనలు
- ప్రభుత్వాలు ప్రజలకు మేలు చేసే విధంగా ఉండాలి కానీ ప్రజల ప్రాణాలు తీయకూడదు అంటున్న ప్రజలు
- ప్రభుత్వం వెంటనే ఇథనాల్ కంపెనీని వెనక్కు తీసుకెళ్లకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేస్తామంటూ హెచ్చరిస్తున్న ప్రజలు
- వేల ఎకరాల పంట పొలాలు నాశనం అవ్వడమే కాక పరిసర గ్రామాల ప్రజలు వ్యాధులు బారిన పడతారు
- ఫ్యాక్టరీ నుండి వచ్చే నీరు పక్కనే ఉన్న తుంగభద్ర నదిలో కలిసి కలుషిత నీటి వల్ల జంతువులు చనిపోతాయి





**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా పెద్ద ధన్వాడ గ్రామ పరిధిలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీపై పరిసర గ్రామాల ప్రజలు కన్నెర్ర చేస్తున్నారు చేయి చేయి కలిపి కంపెనీని తరిమికొడదాం అంటూ గ్రామ గ్రామాల్లో సభలు నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన తీసుకొస్తున్నారు. అసలు ఈ ఇథనాల్ కంపెనీ గత కొన్ని రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన అధికారులు ఇంతవరకు నిమ్మకు నీరు ఎత్తనట్టు ఉంటున్నారు. అసలు ఈ ఇథనాల్ కంపెనీ అంటే ఏంటి? ఇది ఏర్పాటు చేస్తే అక్కడ ఎలాంటి ప్రభావం ఉంటుంది నష్టాలు ఏంటి లాభాలేంటి పూర్తి వివరాలు ఈరోజు మీకు అందుబాటులోకి తీసుకొస్తుంది సూర్య దినపత్రిక...





● ఇథనల్ కంపెనీ వల్ల లాభాలు అంటే పెద్ద చెప్పుకొనేంత లాభాలు ఉండకపోవచ్చు కానీ స్థానిక యువతకు మాత్రం కంపెనీల్లో ఉద్యోగలకు అవకాశం ఉంటుంది. పరోక్షంగా జిల్లాకు కంపెనీ వాణిజ్యపరంగా ఉపయోగపడుతుంది. అసలు ఇథనల్ కంపెనీ ఏర్పాటు వల్ల ఇక్కడ ఉండే ప్రజలకు లాభాల కన్నా నష్టాలే ఎక్కువగా ఉన్నాయి అందుకని ప్రజలు ప్రస్తుత టెక్నాలజీని వాడుకొని వాట్సప్ గ్రూపుల్లో గ్రూపులను క్రియేట్ చేసుకుని ప్రజలకు అవగాహన చేయడమే కాకుండా గ్రామ గ్రామాన వారి వద్దకు వెళుతూ వారికి పూర్తి అవగాహన కల్పిస్తూ కంపెనీని ఎట్టి పరిస్థితిలో ఏర్పాటు చేయించేది లేదు అని భీష్మించి కూర్చున్నారు. ప్రతి ఊరిలో వందలాదిమంది కంపెనీ వ్యతిరేకులు తయారు కావడమే కాకుండా ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటు వ్యతిరేక పోరాట సమితి అనే సోషల్ మీడియా గ్రూప్స్ ఏర్పాటు చేసుకొని ఒక సంస్థ గా ఏర్పడి ప్రజలను ముందుకు తీసుకెళ్తున్నారు.

● ఈ ఇథనాల్ వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు కలుగుతాయి? ఇథనాల్ కంపెనీ వల్ల మానవుల్లో లాభాల కన్నా నష్టాలు ఎక్కువగా ఉన్నాయి. అవి మానవుల్లో విటమిన్ ఈ తక్కువ అయ్యి శరీరంపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది , మెదడులో డొపమైన్ యాక్టివేట్ అయి శరీరంలో హార్మోనల్ అసమ్మతుల్యత ఏర్పడుతుంది , ఎక్కువగా కంపెనీకి ప్రభావితులయితే కాన్సర్ వస్తుంది. గడ్డలు ఏర్పడుతాయి శరీరం మీద దద్దుర్లు వస్తాయి. కాలయం (లివర్) దెబ్బతింటుంది. కళ్ళు మండుతాయి, చర్మం మండుతుంది. నాడీవ్యవస్థ దెబ్బతింటుంది. సరిగా మాట్లాడలేరు, నత్తి వస్తుంది. మెదడు పనితీరు తగ్గి జ్ఞాపకశక్తి మందగించడమే కాక మతిమరుపు వస్తుంది. గుండె సమస్యలు వస్తాయి. బిపి తగ్గుతుంది. మహిళల్లో గర్భాశయం దెబ్బతింటుంది.పుట్టే పిల్లలకి కాళ్ళు, చేతులు వంకర పోతాయి సాధారణ పిల్లల్లాగా వీళ్ళు ఉండరు. మూత్ర పిండాలు దెబ్బతింటాయి, ముత్రం పరిపూర్ణంగా రాదు. కిడ్నీలు పని చేయవు. బ్రెస్ట్ క్యాన్సర్ వస్తుంది. ఎలర్జీ ఆస్తమా ఉన్నవాళ్ళకు చాలా ఇబ్బందికరంగా ఉంటుంది ఊపిరిత్తులు దెబ్బతింటాయి. కోపం పెరుగుతుంది, కోమాలోకి వెళ్ళిపోతారు తీవ్రత ఎక్కువగా ఉంటే మరణించే అవకాశం ఉంటుంది.

● ప్రకృతి పై ప్రభావం ఫ్యాక్టరీ నుండి వచ్చే మీరు సమీపకుంటలలో ప్రవేశిస్తూ బోరుబావుల ద్వారా పొలాలకు పట్టినప్పుడు పంట పొలాలలో భూసారం తగ్గడమే కాక పంటలపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. అలాగే చుట్టుపక్కల ఉండే మొక్కలపై చెట్లపై ప్రభావం ఉంటుంది, కొన్ని సంవత్సరాలలో భూమి సారం పూర్తిగా కోల్పోతుంది అని శాస్త్రీయత ద్వారా నిరూపితమైంది. ఫ్యాక్టరీ నుండి వచ్చే పొగ ద్వారా గాలి కలుషితమై పక్షులపై, జంతువులపై ప్రభావం చూపుతుంది. ఫ్యాక్టరీ దగ్గరలో గాలిని పీల్చుకున్న మనుషులపై తీవ్ర ప్రభావం ఉంటుంది, పైన చెప్పుకున్నట్టుగా ఊపిరితిత్తులు దెబ్బతింటాయి.

● పరిసర గ్రామాల ప్రజల వాదన ఏంటి ఎట్టి పరిస్థితుల్లో ఇథనాల్ కంపెనీని ఇక్కడ ఏర్పాటు చేయొద్దండి అని గట్టిగా కూర్చున్నారు. పెద్ద ధన్వాడ గ్రామ ప్రజలకు పక్కనే ఉన్న చిన్నదాంద్రపాడు గ్రామ ప్రజలు మద్దతిస్తూ ఊరి దగ్గర రచ్చబండ కార్యక్రమం పెట్టుకున్నారు ఈ రచ్చబండ కార్యక్రమంలో సామాజిక స్పృహ కలిగిన వ్యక్తి సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ దేశానికి పల్లెటూరులే పట్టుకొమ్మలని ఆనాడు పెద్దలు ఊరికే అనలేదు అంటూ ఇటువంటి పల్లెలను నాశనం చేయడానికి తుంగభద్ర నది సమీపాన వేల కోట్లు విలువచేసే ఇథనాలు కంపెనీ ఏర్పాటు చేయడానికి పూనుకున్నారు. నది కాలుష్యం కావడమే కాక నది పరివాహక ప్రాంతాల్లో నీటి కాలుష్యము వాయు కాలుష్యము అవుతుందని అన్నారు. ఈ కంపెనీ నుండి వెలువడే వ్యర్థ పదార్థాల వల్ల తెలంగాణ ఆంధ్ర ప్రాంతాలలో చాలా ప్రాంతాలు కాలుష్యపు కోరల్లో చిక్కుకొని జన ప్రాణ నష్టానికి గురయ్యా అవకాశం ఉందని అందువల్ల ఎట్టి పరిస్థితిలోనూ ఈ కంపెనీ ఇక్కడ నిర్మించకూడదని సుధాకర్ గౌడ్ అన్నారు. ఈ నది పరివాహక ప్రాంతంలో ఉన్నటువంటి పుణ్యక్షేత్రాలైన అష్టాదశ శక్తిపీఠమైన జోగులాంబ అమ్మవారి ఆలయం మరియు శ్రీశైల మల్లికార్జున భ్రమరాంబిక ఆలయా లను దర్శించుకునే కోట్లాదిమంది భక్తులు నీటి కాలుష్యంలో చిక్కుకొనే ప్రమాదమున్నదని అన్నారు. అంతేగాక ఈ కంపెనీ చుట్టూ దాదాపు 20 కిలోమీటర్ల వరకు భూగర్భ జలాలు కలుషితమై భూసారం తగ్గి పంటలు నాశనమై భవిష్యత్తులో పంటలు పండే అవకాశం లేదని నిపుణులు చెబుతున్నారు. ఈ యొక్క తుంగభద్రా నది నీరు దాదాపు సగం రాయలసీమకే నీటి సరఫరా చేస్తున్నది కావున తెలంగాణ ఎంపీ మల్లురవి మరియు కర్నూలు ఎంపీ లక్ష్మీనారాయణ, నంద్యాల ఎంపీ శబరి వీరు ఇట్టి విషయాన్ని పార్లమెంటులో తప్పకుండా చర్చించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కావున కేంద్ర ప్రభుత్వం నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి ఇక్కడి ప్రజాభిప్రాయ సేకరణను దృష్టిలో ఉంచుకొని తక్షణమే కంపెనీకి ఇచ్చిన అనుమతులను రద్దుచేసి ప్రజలప్రాణాలను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహేష్ నాయుడు( మాజీ ఉపసర్పంచ్,) సత్యం నాయుడు, వందనము, మీసాల సత్యన్న(మృత్యకారుల సంఘ అధ్యక్షులు)భగత్ సింగ్ యువజన సంఘం గ్రామయువత మరియు గ్రామ రైతులు ఉన్నారు. మరి చూడాలి రైతుల నిరసన ఫలించి కంపెనీ వెళితే బాగుంటుంది అని అందరూ కోరుకుంటున్నారు చూద్దాం.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఎన్యుమరెటర్లు బ్లాకులను ఏర్పాటు చేసుకోవాలి

### - తాసిల్దార్‌ల వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలోభాగంగాఎన్యుమరెటర్ బ్లాకులను ఏర్పాటు చేసుకొని కుటుంబ జాబితాను పకడ్బందీగా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని తహాశీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, గణాంక అధికారులతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై వెబ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన వివరిస్తూ నవంబర్ 6 నుండి ప్రారంభమయ్యే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ముందస్తు ప్రణాళికలు పకడ్బందీగా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. 2011 జనాభా లెక్కల సమయంలో రూపొందించిన ఎన్యూమరేటర్ బ్లాక్ ల ఆధారంగా ప్రస్తుతం పెరిగిన కుటుంబాలతో కొత్త ఎన్యూమరెటర్ బ్లాక్ లను సిద్ధం చేసుకొని అందుకు అనుగుణంగా ఒక నిర్దిష్ట మ్యాప్ తయారు చేసుకోవాలని సూచించారు. ఈ రోజు మధ్యాహ్నం వరకు ఎన్యుమరేటర్ బ్లాక్ లు సిద్ధం చేసుకొని అందులో ఉన్న కుటుంబాల జాబితా తయారు చేసుకోవాలని సూచించారు . నవంబర్ 4 లోపు కుటుంబాల జాబితా సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రతి కొత్త ఎన్యూమరేటర్ బ్లాక్ కు ఒక ఏన్యుమారెటర్ ను ఎంపిక చేసి జాబితా పంపాలని ఆదేశించారు. స ర్వేకు అవసరమైన అన్ని మెటెరిలియల్ క్షేత్రస్థాయికి పంపించడం జరిగిందన్నారు. నేటి నుండి కుటుంబాల జాబితా రూపొందించాలని సూచించారు. సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎన్యుమరెటర్ల పనితీరును పర్యవేక్షిస్తూ అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవిన్యూ జి వెంకటేశ్వర్లు, సిపిఓ భూపాల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారులు, ఎమ్మార్వోలు ఎంపీడీవోలు, గణాంక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
2 నవంబరు 2024

## ఫోక్సో కేసు నమోదు చేయాలి : ఆర్.ఎస్పి.టీం



**అలంపూర్ మేజర్ న్యూస్ :** మైనర్ బాలిక రాజేశ్వరి మరణానికి కారణమైన బండ్ల రాజశేఖర్ రెడ్డి పై ఫోక్సో కేసు నమోదు చేయాలని ఆర్ ఎస్ పి టీం పోలీసులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గట్టు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్ఎస్పి టీం జోగులమ్మ గద్వాల జిల్లా అధ్యక్షులు బండారి సునంద్ మాట్లాడుతూ బిజ్జరం గ్రామానికి చెందిన మైనర్ బాలిక రాజేశ్వరి మరణానికి కారణమైనటువంటి బండ్ల రాజశేఖర్ రెడ్డి పై ఫోక్సో కేసు నమోదు చేయాలి అని డిమాండ్ చేశారు. సామాన్య బీసీ వడ్డెర కుటుంబానికి చెందిన మైనర్ బాలిక రాజేశ్వరి పై లైంగిక వేధింపులు గురిచేసి ఆ పాప పై అక్రమ దొంగతనం కేసు పెట్టి రాజేశ్వరి మందు తాగి చనిపోయేలా చేసిన నిందితుడిని వేంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని అన్నారు. నడిగడ్డలో స్త్రీల స్వేచ్ఛకు భంగం కలగకుండా చూసుకునే బాధ్యత మనపై ఉన్నది కాబట్టి రాజశేఖర్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని జిల్లా ఎస్పీ ని కోరారు .ఫోక్సో కేసు పెట్టి వెంటనే వారం రోజుల్లో జడ్జిమెంట్ కూడా రావాలని డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గట్టు మండల కన్వీనర్ బలిగేర మోజేష్, నడిగడ్డ హక్కుల పోరాట సమితి సభ్యులు ప్రేమ్ రాజ్ మరియు బలిజరాజు, తిరుపతన్న మరియు మద్దెలబండ సామాజిక నాయకులు తిమ్మోతి పాల్గొన్నారు.

## ప్రతి భక్తునికి ఉచిత ప్రసాదం అందించాలి



**అలంపూర్ మేజర్ న్యూస్:** అష్టదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి దక్షిణ కాశీగా పిలవబడే బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలకు వచ్చే ప్రతి భక్తునికి దేవాలయం తరపునుండి ఉచిత ప్రసాదాన్ని అందించాలని జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి అధికార ప్రతినిధి గొంగల ఈశ్వర్, అలంపూర్ బిజెపి టౌన్ అధ్యక్షులు మద్దిలేటి ఆలయ ఈవో పురేందర్ కుమార్కు గురువారం రోజు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే ఆలంపూర్ పుణ్యక్షేత్రంలో వెలసిన ఏకైక శక్తి పీఠానికి వేలాది మంది భక్తులు ప్రతిరోజు దర్శనానికి వస్తుంటారని ఆలయానికి ప్రతి సంవత్సరం కోట్లలో ఆదాయం ఉన్నదని ఇంత పుణ్యక్షేత్రమైన జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలకు వచ్చే భక్తులు అమ్మవారిని స్వామివారిని దర్శించుకున్న అనంతరం వారికి ఆలయ తరఫున ఉచితంగా ప్రసాదాలు అందించే విధంగా పాలకమండలి సభ్యులు, అధికారులు, ప్రభుత్వం, చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇంతటి పవిత్ర పుణ్యక్షేత్రంలో భక్తులకు ఉచితంగా లడ్డు ప్రసాదం చేస్తే ఇంకా భక్తుల సంఖ్య పెరిగే పరిస్థితి ఉందని కావున తప్పకుండా ఆలయ అధికారులు పాలకమండలి సభ్యులు ప్రత్యేకంగా వీటిపై దృష్టి పెట్టి భక్తులకు ఉచిత ప్రసాదాన్ని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## నేడు అనాకులం గోకులంలో గోవర్ధన పూజ
## హాజరుకానున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే
## గోశాల నిర్వాహకులు రఘుప్రసన్న భట్



**మక్తల్ మేజర్ న్యూస్** గోమాత సకల విశ్వమునకు తల్లివంటిది 33 కోట్ల దేవతల సన్నిధానం కలిగిన గోమాత ను పూజిస్తే 33 కోట్ల దేవతలను పూజించిన ఫలం కలుగుతుందని అందుకే ప్రతి ఒక్కరినీ గోపూజలో భాగస్వాములను చేసె లక్షంతొ నేడు శనివారం రోజు మండల పరిధిలోని పసుపుల సమీపంలోని అనాకులం-గోకులం గోశాలలో గోవర్ధన పూజ గోపూజ నిర్వహిస్తున్నట్లు గోశాల నిర్వాహకులు కొడంగల రాధాకృష్ణ భట్ ,రఘుప్రసన్న భట్ ,మోహన్ భట్ తెలిపారు. శుక్రవారం వారు స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ... గో పూజా కార్యక్రమానికి మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ,మాజీ ఎంపిపి, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. గోపాలకులందరూ చేరి గోవులకు ఆశ్రయమైన గోవర్ధన పర్వతాన్ని పూజిస్తున్నప్పుడు దేవేంద్రుడు రాళ్ళ వర్షాన్ని కురిపిస్తాడు గోపాలుకుడైన శ్రీకృష్ణ భగవానుడు గోవర్ధన పర్వతాన్ని తన ఎడమచేతి చిటికెన వేలుతో పైకి లేపి గోపాలకులందరిని రక్షిస్తాడని వారు తెలిపారు. అంతేగాక గోవులకు ఆశ్రయమైన గోవర్ధన పర్వతము వేరు కాదు నేను వేరు కాదు అని శ్రీ కృష్ణ పరమాత్మ చెప్పి ప్రతి సంవత్సరం గోవర్ధన పూజను ఆచరించమని ఆదేశిస్తాడు. అప్పటి నుంచి దీపావళి మరుసటి రోజున గోవర్ధన పూజ ను ఆచరించడం ఆనవాయితీగా వస్తున్న సత్సంప్రదాయమని అందుకే అనాకులం-గోకులం గోశాలలో ప్రతి సంవత్సరం వలే ఈ సంవత్సరం కూడా గోవర్ధన పూజా తోపాటు శ్రీసూక్త హెూమం అన్నదానం మొదలైన కార్యక్రమాలు జరుగుతాయని వారు తెలిపారు. సుమారు 93 ఆవులు ఒకే దగ్గర ఉంటే అది ఒక క్షేత్రానికి సమానమని అనాకులంగోకులం గోశాల వందకు మించి గోమాతలు ఉన్న పరమపవిత్రమైన దివ్య సన్నిధానం అని వారు తెలిపారు. సనాతన ధర్మ బంధువులందరూ నేడు జరిగే గోవర్ధన పూజ లో పాల్గొని అన్న ప్రసాదమును స్వీకరించి గోమాత, గోపాలకృష్ణుడి సేవలో తరించి గోవర్ధనుడి అనుగ్రహమునకు పాత్రులు కావల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు

# ఘనంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి 53వ జన్మదిన వేడుకలు



**మక్తల్ మేజర్ న్యూస్** ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి 53వ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి శుక్రవారం సాయంత్రం స్థానిక పడమటి ఆంజనేయస్వామి నల్లజానమ్మ ఆలయాల్లో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే నివాసంలో జరిగిన జన్మదిన వేడుకల్లో నియోజవర్గంలోని ఏడు మండలాల నుంచి నాయకులు అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యేను శాలువా పూలమాలలతో సత్కరించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు జీవితాంతం తన అభిమానులకు రుణపడి ఉంటానని నియోజవర్గ అభివృద్ధి కోసం తను శయా శక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి జన్మదిన సందర్భంగా.. పడమటి ఆంజనేయస్వామి దేవాలయం లో పెద్ద ఎత్తున అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహించారు, ప్రభుత్వ సివిల్ ఆస్పత్రిలో పండ్లు, బ్రెడ్లు%ు% పాలు పంపిణీ చేశారు, సంగంబండ ప్రాజెక్టు పరిధిలోని బండను తొలగించి పది గ్రామాలకు పైగా సాగునీరు అందించిన ఎమ్మెల్యేకి రైతు సోదరులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున బండ పగలగొట్టిన ప్రాంతంలో భారీ కేక్ కట్ చేస్తూ బాణాసంచా కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నిరంతరం రోజుకు 18 గంటలు పనిచేస్తూ అభివృద్ధి కొరకు శ్రమిస్తూ విద్య, వైద్యం%ు% గ్రామీణ రోడ్ల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ మక్తల్ లో150 పడకల ఆసుపత్రి, సమీకృత గురుకుల విద్యాలయాలు, డిగ్రీ కాలేజ్, కోర్టు %ు% ఫైర్ స్టేషన్, గ్రామీణ ప్రాంతంలో నీటి ఎద్దడి తీరడం కొరకై పలు గ్రామాల్లో బోర్లు వేయించిన ఘనత ఎమ్మెల్యేదని కొనియాడారు. కర్ని గ్రామంతోపాటు పలు గ్రామాలు, వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం నిర్వహించారు మక్తల్ పట్టణంలోని ముదిరాజ్ భవన్ లో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలకృష్ణారెడ్డి, జి .లక్ష్మారెడ్డి, కట్ట సురేష్ కుమార్ గుప్తా, కోళ్ల వెంకటేష్, గణేష్ కుమార్, ఆనంద్ గౌడ్, అశోక్ గౌడ్, గొల్లపల్లి నారాయణ ,కృష్ణయ్య గౌడ్, నాగిరెడ్డి, శివరాం రెడ్డి, వల్లంపల్లి లక్ష్మన్న, కావలి తాయప్ప, వాకిటి హనుమంతు, వాకిటి ఆంజనేయులు, కర్రెమ్ అంజప్ప, గాయత్రి అనిల్ మందుల నరేందర్, బోయ వెంకటేష్ ,హమ్మద్ నూరుద్దీన్, హేమ సుందర్, అబ్దుల్ రెహ్మాన్, ఫయాజ్, శంషాద్దీన్, ఉసాముద్దీన్, పీర్ పాషా, అఫ్రోజ్, బోయ నరసింహ, కావలి రాజేందర్, గుడెబల్లూర్ నాగరాజ్, సత్యారం రవి, ఓబులేష్, వెంకట రాములు, కృష్ణమూర్తి, మిస్కిన్ నాగరాజు, చందాపురం రాములు, రాము, బహదూర్, పంచలింగాల నాగేష్, నరసింహ, గుంతల రవి ,కల్లూరి గోవర్ధన్, మెకానిక్ రాము, నీలగౌడ్ , సంతోష్ రెడ్డి, బలరాం రెడ్డి ,అజయ్ రెడ్డి ,బి.వెంకట్ రెడ్డి, ఆనంపల్లి రాము, శేఖర్ , కృష్ణ, గార్లపల్లి అశోక్ గౌడ్, డీజే అనిల్, వాకిటి శేఖర్, బాలరాజ్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



**కృష్ణ మేజర్ న్యూస్ :** మక్తల్ శాసనసభ్యులు, డాక్టర్ వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకలు శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పల్లె సురేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదినం పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీ శ్రీ క్షీరలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే, డాక్టర్ వాకిటి శ్రీహరికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నాయకులు అప్యాయంగా ఒకరికొకరు స్వీట్ తినిపించుకున్ని ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రైవేటు ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పల్లె సురేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, ప్రజా సేవే పరమావధిగా ప్రజా ప్రభుత్వ పాలనలో నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారన్నారు. విద్య, వైద్యం, నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా ఎమ్మెల్యే పనిచేస్తున్నారని కొనియాడారు. ఎమ్మెల్యే ఆయురారోగ్యాలతో ఉండాలని, రాబోయే రోజుల్లో మంత్రివర్యులై మక్తల్ నియోజకవర్గం ప్రజలకు మెరుగైనా సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ గౌడ్, బీమ్సీ నాయక్ , మైనారిటీ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్,సి. తిమ్మన్న, వీరేష్, అనిల్ ,వెంకటేష్, తిమ్మప్ప ,రమేష్, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సిపిఎం రెండవ జిల్లా మహాసభలు విజయవంతం చేయాలి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో నవంబర్ 3,4 తేదీల్లో జరిగే సిపిఎం పార్టీ జిల్లా రెండో మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండమీది బాల్ రామ్ నారాయణపేట మండల కార్యదర్శి బాలప్ప ప్రజలను కోరారు.గురువారం రోజు నారాయణపేట మండల పరిధిలోని బొమ్మను పాడు, బండగొండ గ్రామాలలో విస్తృతంగా పర్యటిస్తూ ఇంటింటి ప్రచారం చేసారు. ప్రజలతో కలుస్తూ సిపిఎం పార్టీ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.మూడు సంవత్సరా లకొకసారి జరిగే పార్టీ మహాసభలు ఎంతో ముఖ్యమైనవని తెలియజేశారు .మహాసభలే సీపీఎం పార్టీ రానున్న మూడు సంవత్సరాల దిశ నిర్దేశాన్నీ చేస్తాయని తెలిపారు. మొదటి రోజు గొప్ప బహిరంగ సభఉంటుంద న్నారు,ఈ భహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్ సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ ముఖ్య అతిథులుగా హాజరుకానునట్లు వారు తెలిపారు.సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కార్యకర్తలు హనుమంతు వెంకటేశు ఒగ్గు బాలప్ప కళ్యాణ్ ఆనంద్ రాములు అబ్దుల్ బండగొండ గ్రామంలో తిరుపతి రాజు మాసప్ప దస్తప్ప తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్‌లో జరిగే సిపిఎం రెండవ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి : సిపిఎం నాయకులు



**కృష్ణ మేజర్ న్యూస్ :** మక్తల్ పట్టణ కేంద్రంలో 3,4 తేదీలో జరిగే సిపిఎం పార్టీ రెండవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు ప్రజలను కోరారు. శుక్రవారం మండల పరిధిలోని గుడేబల్లూర్ గ్రామంలో రెండవ జిల్లా మహాసభల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ నీతి నిజాయితీగా నిరాకరంగా సిపిఎం పార్టీ ప్రజల కోసం పనిచేస్తుందన్నారు. 3 వ తేదీ ఆదివారం మక్తల్ మార్కెట్ యార్డ్ గంజులో జరుగు బహిరంగసభ,అంతకుముందుభారీ ర్యాలీ ఉంటుందన్నారు. ఆనంతరం ఈ మహాసభలకు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు టీ సాగర్, జాన్ వెస్లీ, భూపాల్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు. కావున రైతులు ,కూలీలు, కార్మికులు ,యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ మహాసభలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కార్యదర్శి బొల్ల బోడి దేవప్ప, నర్సప్ప, బాదల్ మారెప్ప, చిట్యాల వెంకటేష్, మహాదేవ్, భీమప్ప, బాలరెడ్డి, కొత్తపల్లి నరసింహ,బాదల్ తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుల గణనపై అభిప్రాయ సేకరణ సమావేశాన్ని జయప్రదం చేయండి
## - వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** సమగ్ర కులగణనపై నేడు వనపర్తిలో తలపెట్టిన అభిప్రాయ సేకరణ సమావేశాన్ని జయప్రదం చేయాలని వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మండ్ల దేవన్న నాయుడు పిలుపునిచ్చారు ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన పేర్కొని వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ సర్కార్%ౌ% 2014లో సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించిన సంగతి విదితమే. రాష్ట్రవ్యాప్తంగా ఒకే ఒక్కరోజులో ఆ సర్వేను పూర్తి చేశారు. అయితే అందులోని విషయాలను మాత్రం పదేండ్లపాటు బయటపెట్టకపోవటం గమనార్హం. అని అన్నారు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు పెంచాలనే సదుద్దేశంతో... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 6వ తేదీ నుంచి సమగ్ర కులగణన చేపడుతున్న నేపథ్యంలో టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే తుడి మేఘ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ అధ్యక్షతన వనపర్తి లోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో నవంబర్ 2.వ తేది ఉదయం 10:00 గంటలకు కుల గణనపై అభిప్రాయ సేకరణ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు, అన్ని కుల సంఘాల నాయకులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మేధావులు, న్యాయవాదులు,ప్రజా సంఘాల ప్రతినిధులు, విద్యార్థి సంఘాల నాయకులు హాజరై అమూల్యమైన సూచనలను, సలహాలను ఇవ్వాలని కోరారు.

## శాంతి భద్రత దృష్ట్యా జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ నేటి నుండి డిసెంబర్ 1వరకు అమలు : ఎస్పీ డీ. జానకి

**పాలమూరు మేజర్ న్యూస్ :** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని పోలీస్ 30 ఆక్ట్ (1861) అమల్లో ఉంటుందని ఎస్పీ డి జానకి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేటి నుంచి డిసెంబర్ ఒకటవ తేదీ వరకు అమల్లో ఉంటుందని, పోలీస్ శాఖ అనుమతి లేకుండా బహిరంగ సభలు, ఊరేగింపులు, ధర్నాలు చేపట వద్దని పేర్కొన్నారు. 30 పోలీస్ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున సబ్ డివిజనల్ పోలీస్ అధికారి, పోలీస్ ఉన్నత అధికారుల నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని పేర్కొన్నారు.నిషేదిత ఆయుధాలు, కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు ప్రేలుడు పదార్థములు, నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుధములను వాడరాదని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను మరియు జనసమూహం ప్రోగు అవుట వంటివి నిషేధమని తెలిపారు. లౌడ్ స్పీకర్ లు, డీజే లు వంటివి వినియోగించ వద్దన్నారు.నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ ఆక్ట్ 1861 కింద శిక్షార్హులు అవుతారని పేర్కొన్నారు.

## రెండు బైకులు ఢీకొని ఇద్దరు మృతి



**గండీడ్ మేజర్ న్యూస్:** రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొని ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన గండీడ్ మండలం సల్కర్ పేట్ శివారులోని అంతర్ గంగ దగ్గర జరిగింది.మహమ్మదాబాద్ ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గురువారం సాయంత్రం కొండాపూర్ గ్రామానికి చెందిన బోరు రవికుమార్ (19), కులకచెర్ల మండలం పటేల్ చెరువు తండాకు చెందిన రవి నాయక్ (30) ఇద్దరు ఎదురెదురుగా బైకులు ఢీకొని ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు.బోరు రవికుమార్ తండ్రి అయిన బోరు మైబయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ట్రాక్టర్ రూటర్లో చిక్కుకొని మహిళా మృతి



**కొత్తకోట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాటవెల్లి తండాలో మహిళా మృతి చెందిన సంఘటన తండాలోని ప్రజల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు బ్రతుకుతెరువు కోసం నిత్యం కూలి పనులు చేసుకునే మహిళ ముడవతి రేణుకా భర్త రాములు నాయక్ వయసు 28 దినసరి కూలీలో భాగంగా గురువారం వేరుశనగ పంట కూలీ పనులకు వెళ్ళగా ప్రమాదవశాత్తు పైటకొంగు టాక్టర్ రూటర్లో చిక్కుకొని అక్కడికక్కడే మరణించినట్లు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు తక్షణమే సంఘటన స్థలానికి చేరుకుని మృతికి గల కారణాలను తెలుసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. మృతి చెందిన మహిళకు సంవత్సరాల 9 బాబు ఉన్నట్లు తెలుస్తుంది.

## విద్యుతాఘాతంతో రైతు మృతి



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** ట్రాన్స్ఫార్మర్ జంపర్ పోయిన ఎవరు పట్టించుకోకపోవడంతో ట్రాన్స్ఫార్మర్ బంద్ చేసి మరమ్మతు చేస్తుండగా విద్యుతఘాతానికి గురై రాత్లావత్ మాల్యానాయక్ (34) అనే రైతు మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని వసురాంతాండ పంచాయతీ పరిధిలోని అలుగు తాండకు చెందిన మృతుడు మాల్యానాయక్ తో పాటు అదే తాండకు చెందిన ఇద్దరు రైతులు, గంగారం గ్రామానికి చెందిన మరో ఇద్దరు రైతులతో కలిసి ఐదుగురు ట్రాన్స్ఫార్మర్కు విద్యుత్ సరఫరా నిలిపేసి మరమ్మతు చేసేందుకు మృతుడు మాల్యా నాయక్ దిమ్మెపైకి ఎక్కాడు. ట్రాన్స్ ఫార్మర్ బంద్ చేసినప్పుడు ఒక విద్యుత్ లైన్ ఫీజ్ వైర్ పట్టుకపోయి ఉండటాని గమనించని మాల్యానాయక్ జంపర్ వేసేందుకు యత్నించగా విద్యుత్ ఘాతానికి గురై పెద్ద మంటలు వచ్చి కిందపడి మృతి చెందాడు. పక్కనే ఉన్న మిగతా నలుగురు రైతులు అప్రమత్తమై భయంతో దూరంగా జరిగి ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. ఐదు ఎకరాల్లో సాగు చేసిన వేరుశనగ పంట ఎండిపోతుందని అందోళనతో ట్రాన్స్ఫార్మర్ మరమ్మతు చేస్తూ మాల్యానాయక్ కరెంట్ షాక్ మృతి చెందడంతో తాండలో విషాద ఛాయలు అలుముకున్నారు. మృతుడికి భార్య శాంతి, ఇద్దరు కూతుళు ్ళ, ఒక కొడుకు ఉన్నారు. ఈఘటనపై భార్య శాంతి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసు న్నట్లు ఎస్ కె. శ్రీనివాస్ తెలిపారు.

## కర్రెమ ఆలయంలో ఇక ప్రతి అమావాస్యకు అన్నదానం కార్యక్రమం

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని పళ్ళ ( పరిమళ నగర్) లో 9వ వార్డు ఉన్నటువంటి శ్రీశ్రీశ్రీ కర్రెమ ఆలయంలో శుక్రవారం రోజు అన్నదానం నిర్వహించడం జరిగింది. ఇక ప్రతి అమావాస్య నాడు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చెయ్యడం జరుగుతుందని ఆలయ కమిటీ తెలియజేశారు. ఇట్టి సదవకాశాన్ని భక్తులు ఉపయోగించుకోవాలని కోరారు.

## అగ్ని ప్రమాదంలో మొక్కజొన్న కంకులు దగ్ధం



**లింగాల,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన లింగాల శివారులోని వ్యవసాయ పొలంలో నిల్వ ఉంచిన మొక్కజొన్న కంకులు అగ్నిప్రమాదంలో దగ్ధమైన సంఘటన శుక్రవారం జరిగింది. బాధిత రైతు గోడవర్ల తిరుపతయ్య తెలిపిన వివరాల ప్రకారం పది ఎకరాల వ్యవసాయ పొలంలో మొక్కజొన్న సాగు చేసినట్లు తెలిపారు. వర్షాలు కురుస్తున్న కారణంగా తెంపిన మొక్కజొన్న కంకులను ధాన్యంగా మార్చలేదని వెల్లడించారు. వ్యవసాయ పొలంలో నిల్వ ఉంచిన బాగా ఎండిఉన్న మొక్కజొన్న కంకుల కుప్పకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టగా పెద్దగా మంటలు రేగాయి. చుట్టుపక్కన ఉన్న రైతులు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటన స్థలానికి వెళ్ళి మంటలు ఇతర మొక్కజొన్న కుప్పల పైకి వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకుంటూ మంటలను ఆర్పడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లు తెలిపారు.

## పోలీస్ హెడ్ క్వార్టర్లో ఘనంగా ఏక్తా దివస్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్ లో గురువారం మాజీ కేంద్ర హెూం మంత్రి స్వాతంత్ర యోధుడు సర్ధార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పూలమాలవేసి ఘనంగ నివాళు లర్పించారు, అనంతరం పోలీసు సిబ్బందితో ఏక్తా దివాస్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సర్ధార్ వల్లభాయ్ పటేల్ గారి జయంతిని పురస్కరించుకొని అక్టోబర్ 31ని రాష్ట్రీయ ఏక్తా దివాస్ గా పిలుస్తాం అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ గారితో మన తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక అనుబంధం వుంది. 1947 ఆగస్టు 15న మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. కానీ నిజాం పాలనలో వున్న మన తెలంగాణ రాష్ట్రానికి సర్ధార్ వల్లభాయ్ పటేల్ పోరాట పటిమతో 1948 సెప్టెంబర్ 17న భారత దేశంలో విలీనం కావడం జరిగిందన్నారు. వందలాది సంస్థానాలను ఒక్కటి చేసినమహనీయుడికి ఘననివాళి అర్పిస్తూ, జాతి సమైక్యతకు పునరంకితమై మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే స్వాతంత్ర సమరయోధులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రియాజ్, ఆర్ ఐ నరసింహ,ఆర్ ఎస్సై శివశంకర్, అర్మడు రిజర్వు పోలీసులు తదతరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి సర్వేకు సర్వం సన్నద్ధం



**నవాబుపేట్ మేజర్న్యూస్:** తెలంగాణ వ్యాప్తంగా ఈనెల 6వ తేదీ నుంచి చేపట్టబోయే ఇంటింటికి సమగ్ర సర్వేను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. రాష్ట్రంలో గల ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, సబ్బండ వర్ణాల సామాజిక ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ అవకాశాల కల్పన నిమిత్తం ఈసర్వేని చేపట్టింది. నిన్న శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం నందు సర్వే కోసం జిల్లా నుండి వచ్చిన స్టేషనరీనీ, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శుల ద్వారా ఎన్యూమరేటర్లలకు పంపించారు. ఎంపీడీవో జయరాం నాయక్,ఎంపిఒ బద్రు నాయక్ లు మండలంలోని వివిధ గ్రామాలతో పాటు పోమాల్ గ్రామంలో సమగ్ర ఇంటింటి సర్వే కోసం ఇండ్ల జాబితా తయారు చేస్తున్న ప్రక్రియను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేందర్ రెడ్డి, గ్రామ పెద్దలు సదాశివరెడ్డి, దొరశెట్టి మల్లికార్జున్. గ్రామపంచాయతీ సిబ్బంది బుడ్డొల్ల నరసింహులు,గుట్టమీది శ్రీశైలం,ఆగిర్యాల మొగులయ్య,చాకలి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించనున్న ఎమ్మెల్యే చిట్టెం వర్ణిక రెడ్డి



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధన్వాడ కార్యాలయం నందు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు,ధన్వాడ,కొనుగోలు కేంద్రం, ,గోటూర్ కొనుగోలు కేంద్రం, చిట్టెం పర్ణిక రెడ్డి ఎమ్మెల్యే చేత ప్రారంబోత్సవ కార్యక్రమం ఉంటుంది కావున సంఘ సభ్యులు మరియు డైరెక్టర్, రైతులు వివిధ గ్రామాల ప్రజాలు పురప్రముఖులు అందరూ తప్పకుండా హాజరు కావాలని వై.వెంకట్రాం రెడ్డి అధ్యక్షులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధన్వాడ కే.వెంకట్రాములు సెక్రెటరీ విలేకరుల సమావేశంలో తెలిపారు.

## ముళ్ళ పొదల్లో పసికందు లభ్యం



**అమరచింత, మేజర్ న్యూస్:** ముళ్ళ పొదల్లో పసికందు లభ్యమైన సంఘటన అమరచింత మండల పరిధిలోని కిష్టం పల్లి గ్రామంలో జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం గురువారం అర్ధరాత్రి పూట కిష్టంపల్లి గ్రామ సమీపంలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి, మహర్షి వాల్మీకి ఆలయం దగ్గర ఉన్న ముళ్ళ పొదల్లో ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు పసికందును పారేసి పోయినట్లు కనిపించిందని తెలిపారు. శుక్రవారం తెల్లవారుజామున ఆ పసికందు ఏడుపులు వినిపిస్తున్న నేపథ్యంలో గ్రామస్తులు విని వెంటనే పోలీసులకు, ఐసిడిఎస్ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. ఆ పసికందుకు ముండ్ల కంప లో వేయడం ద్వారా కాట్లు పడినట్లు ఉన్నావని, చీమలు కొరికి గాయాలతో ఉన్నావని తెలిపారు. గ్రామస్తులు 108 అంబులెన్స్ పంపమని అధికారుల కోరగా ఆలస్యం అవుతుందని తెలపడంతో గ్రామస్తులు ఒక కారులో అంగన్వాడి టీచర్ చంద్రకళను ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం పంపినట్లు తెలిపారు. ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారులు ఆ పసికందు (ఆడపిల్ల) కు ప్రథమ చికిత్సలు చేయించారు. ఐ సి డి ఎస్ సూపర్వైజర్ నర్మద, అమరచింత తహసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో శ్రీనివాసులు చేరుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ పసికందును వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారులు ఆ పసికందుకు వైద్య పరీక్షలు చేసినట్లు పాప ఆరోగ్యకరంగా ఉందని సూపర్వైజర్ నర్మదా తెలిపారు. వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి అమరచింత తహసిల్దార్ రవికుమార్ కూడా వెళ్లి ప్రభుత్వ ఆసుపత్రి లో పాపకు మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలని వైద్యాధికారులకు కోరినట్లు తెలిపారు. ఆసుపత్రిలో మూడు రోజులపాటు పాపకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆ పాపను మహబూబ్ నగర్ లోని శిశువిహార్ కు పంపుతున్నట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ నర్మదా తెలిపారు.

## జగద్గురు శ్రీ దేవేంద్ర స్వామి ఆలయంలో పూజలు



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండలంలోని నాగల్ కడుమూరులో వెలసిన శ్రీ జగద్గురు దేవేంద్ర స్వామి ఆలయంలో అమావాస్య సందర్భంగా శుక్రవారం ఆలయ నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి అమావాస్యకు ఆలయంలో జగద్గురు శ్రీ దేవేంద్ర స్వామికి ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు నవీనాచారి, వెంకటాచారి ఆధ్వర్యంలో పూజలను నిర్వహించి భక్తులకు అన్నదాన ప్రసాదం కావిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎం శ్రీనివాస్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మూడు బూతులలో 1000 మందికి బిజెపి సభ్యత్వం

### - బిజెపి ప్రాథమిక సభ్యత్వం చేయిస్తున్న బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి



**నర్వ మేజర్ న్యూస్:** బీజేపీ కార్యకర్తలకు, నాయకులకు, రైతులకు, వ్యాపారస్తులకు, విద్యావంతులకు,ఉద్యోగస్థులకు మరియు బీజేపీ కుటుంబసభ్యులకు దీపావళి శుభాకాంషలు తెలిపిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి. శుక్రవారం రోజు దీపావళి పండగ శుభ సందర్భముగా నర్వ మండల కేంద్రములోని మూడు భూతులలో (274,275,276) కలిపి 1000 మందికి బీజేపీ సభ్యత్వం చేయించడం జరిగింది అని తెలియజేశారు. మన భారత ప్రధాని నరేంద్ర మోడీ విజన్ 2047 వరకల్లా మన భారతదేశాన్ని ప్రపంచంలోని అగ్రరాజ్యాల సరసన నిలపడమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలియజేసిన దానికి గుర్తుగా, శుక్రవారం రోజు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి బీజేపీ ప్రాథమిక సభ్యత్వంలో భాగంగా తన మొబైల్ రెఫరల్ కౌంట్ ద్వారా 2047 మందికి బీజేపీ సభ్యత్వం చేయించారు అని ఈ సందర్భముగా గుర్తు చేశారు. అదేవిదంగా ప్రతి బీజేపీ కార్యకర్త ప్రతి భూత్ నుంచి 200 మందికి పైగా సభ్యత్వం చేయించాలని, అదేవిదంగా ప్రతి భూత్ లో ఇద్దరు వ్యక్తులు వంద వంద బీజేపీ సభ్యత్వం చేస్తేనే బీజేపీ క్రియాశీల సభ్యత్వానికి అర్హత సాధిస్తారని ఈ సందర్భముగా గుర్తుచేస్తూ, ఇట్టి విషయాన్ని బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాలుగా భావించాలని కోరారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**మద్దూరు మేజర్ న్యూస్** : గురువారం రోజు ఉమ్మడి మండలంలో దుప్పటి గట్టు గ్రామంలో సీఎం ఆర్ఎఫ్ చెక్కులను, కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి తిరిగి ఇచ్చారు, వెంకటయ్యకు, 50,000, జీ భగవంతు, 50,000, జి స్వామి 9000, అదేవిధంగా శుక్రవారము మన్నపుర్ గ్రామంలో ఫయాజ్‌కు 65000, ఎక్కమెడ్ గ్రామంలో, లాలప్పకు 40500, వైల రూపాయల చెక్కలను, అందజేశారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, అల్లిపూర్ మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి, దుప్పటి గట్టు మాజీ సర్పంచ్ వెంకట్, మన్నపూర్ శ్రీనివాస్ రెడ్డి, రాజు, జనార్దన్, రెడ్డి, నరేష్, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## భావితరాలకు మార్గ దర్శకులు సీనియర్ సిటిజన్స్



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్** : సీనియర్ సిటిజన్స్ భావితరాలకు మార్గ దర్శకులు అని సమాజంలో తల్లిదండ్రులతో పాటు పెద్దలకు ప్రేమను పంచి గౌరవించాలని డాక్టర్ సాయి బాబా ,సింగిల్ విండో డైరెక్టర్ మల్లేష్ అన్నారు వయో వృద్ధులదినోత్సవం సందర్భంగా గురువారం విద్యావంతుల ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ వెంట్రాములు ఆధ్వర్యంలో బాలకేంద్ర ంలో రిటైర్డ్ ఎంఈవో వెంకట్ రెడ్డి, ఆత్మరాం ఎడికె రిటైర్డ్ ఎఈ, కొనంగేరి నారాయణ, కవి రామ్మోహన్ రావ్, బన్సీలాల్, అంబాజీ రావ్, మాజీ కౌన్స్ లర్ చిన్నయ్య బుగ్గ ప్ప,వెంకట్రాములు, 10మంది సీనియర్ సిటిజన్స్ ను పూలమాల శాలువ జ్ఞాపికతో సత్కరించి మిఠాయిలను పంపిణీ చేశారు ఇకార్యక్రమంలో ఎస్పి బాలు రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి బాలకేంద్ర నిర్వాహకులు సంగనర్సింహులు వసంత్ కుమార్, దూస నర్సింహులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా దీపావళి పర్వదిన వేడుకలు



**తెలకపల్లి మేజర్ న్యూస్** : మండల కేంద్రంలో మరియు పరిసర గ్రామాల్లో శుక్రవారం దీపావళి పర్వ దిన వేడుకలు ప్రజలు అంగరం గవైభవంగా జరుపుకు న్నారు లక్ష్మీదే వి నోములు ఉన్నవారు వేద పండితుల ఆధ్వర్యంలో నోముల వ్రతాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు ఇళ్ళ ముందు దేవాలయ ప్రాంగణాల్లో ద్వీప జ్యోతులను వెలిగించారు అనంతరం బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహిం చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీపావళి సందర్భంగా లక్ష్మీ నోములు నోచిన వారికి శుభాలు జరుగుతాయని విశ్వాసం నమ్మకం అదేవిధంగాకార్తీక మాసం సందర్భంగా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## క్రీడల్లో జాతీయ స్థాయికి రాణించాలి

### అండర్-19 బాలుర కబడ్డీ జట్టు కు ట్రాక్ సూట్స్ అందజేత

### తెలంగాణ రాష్ట్ర మాజీ శాట్స్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి



**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్** గ్రామీణక్రీడాకారులు క్రీడల్లో మెలుకువలను అందిపుచ్చుకొని జాతీయస్థాయిలో రాణించాలని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర రెడ్డి ఆకాంక్షించారు.శుక్రవారం మండలంలోని అల్లీపురం గ్రామంలో ఇందిరమ్మ మినీ ఇండోర్ స్టేడియం లో వారం రోజుల పాటుగా తెలంగాణ రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా అండర్-19 బాలుర కబడ్డీ శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణరాష్ట్ర మాజీ శాట్స్ చైర్మన్ విచ్చేసి కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకొని మాట్లాడుతూ మా స్వగ్రామంలోని అల్లీపురం మినీ ఇండోర్ స్టేడియంలో ఉమ్మడి జిల్లా అండర్-19 బాలుర కబడ్డీ జట్టు శిక్షణ శిబిరంను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా మరెన్నో శిక్షణ శిబిరాలను నిర్వహించాలని కోరారు .నవంబర్ 03 నుండి 05 వరకు అడ్డాకల్ మండలం రాచాల గ్రామంలో జరిగే తెలంగాణ రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-19 బాలుర కబడ్డీ ఛాంపియన్ షిప్ లో గెలుపొందాలని క్రీడాకారులకు సూచించారు.ఉమ్మడి జిల్లా కబడ్డీ జట్ట అండర్-19 బాలురకు శాట్స్ మాజీ చైర్మన్ ట్రాక్ సూట్స్ అందజేశారు.అల్లీపురం మినీ ఇండోర్ స్టేడియం కబడ్డీ కోచ్ మల్లేష్, జూనియర్ అసిస్టెంట్ జి.నరేష్, గ్రామ మాజీ సర్పంచ్ యం. రఘువర్ధన్ గౌడ్, గ్రామ మాజీ కో-ఆప్షన్ మెంబెర్ మహేందర్ రెడ్డి, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు రాజు, ఆంజనేయులు పాల్గొన్నారు.

## యూనిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ చాలా ముఖ్యం : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** యూనిఫాం వేసుకున్న ప్రతి ఉద్యోగికి క్రమశిక్షణ తప్పనిసరి అని నారాయణపేట జిల్లా ఎస్పి.యోగేష్ గౌతం అన్నారు. శుక్రవారం ఉదయం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లాలోని హెూంగార్డ్స్ అందరికీ హెూమ్ గార్డ్ కమాండెంట్ ఆర్. వెంకటేశ్వర్లు తో కలిసి ఎస్పి యోగేష్ గౌతం హెూంగార్డ్ దర్బార్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ ఎం హెూమ్ గార్డ్స్ బదిలీ గురించి లిస్టు తయారు చేయడం జరిగిందని వారు 66 మంది ఉన్నారనీ. వారి ప్రపోజల్స్ పంపించడం జరిగిందని తెలిపారు. త్వరలో వారిని ట్రాన్స్ఫర్ చేయడం జరుగుతుందని వారి ప్లేస్ లో ఉమ్మడి జిల్లాల నుండి 66 మంది జిల్లాకు రావడం జరుగుతుందని తెలిపారు. అలాగే హెూంగార్డ్ సిబ్బందికి యూనిఫామ్ అలవెన్స్ గురించి, రైన్ కోట్స్ హెల్త్ కార్డు, గురించి పై అధికారులకు ప్రపోజల్స్ పంపించడం జరిగిందన్నారు.వాటిని త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికి హెల్త్ ప్రొఫైల్ తయారు చేయడం జరుగుతుందన్నారు. యూనిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ చాలా ముఖ్యమని యూనిఫాంలో ఉన్న వారిని పదిమంది గమనిస్తూ ఉంటారని అది తెలుసుకొని విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి దర్బార్ నిర్వహించడం జరుగుతుందన్నారు. హెూంగార్డు సిబ్బందికి విధి నిర్వహణలో కానీ వ్యక్తిగతంగా కానీ ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తెలపాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి ముందుంటామన్నారు, యూనిఫాం సర్వీస్ డెలివరీలో అందరూ సమానమని అందరము ఒకే కుటుంబ సభ్యులకు సంబంధించిన వారిమని తెలిపారు, బాధ్యతగా విధులు నిర్వర్తించిన పోలీస్ శాఖ ప్రతిష్టను పెంపొందించే విధంగా ఉండాలని సూచించారు. క్రమశిక్షణ తప్పిన వారిపై చర్యలు తీసుకోవడంజరుగుతుందన్నారు క్రమశిక్షణతో విధులు నిర్వహించే వారిని గుర్తించి రివార్డులు అవార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు.పోలీస్ శాఖలో పని చేస్తున్నప్పుడు సర్వీస్ నియమాలకు విరుద్ధంగా ప్రవర్తించరాదని, డ్యూటీలో ఉన్న ఆఫ్ డ్యూటీలో ఉన్న పోలీస్ శాఖ ప్రతిష్టను భంగపరిచే విధంగా ప్రవర్తించరాదని, అందరూ క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. పోలీస్ శాఖ లో పనిచేస్తూ నిబంధనలు అతిక్రమిస్తే భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను వివరించారు. మీమీ సమస్యలు ఏమైనా ఉంటే పై అధికారులకు, లేదా ఎస్పీ కార్యాలయానికి వచ్చి నేరుగా తెలపాలని సూచించారు. ఈ సందర్భంగా హెూంగార్డ్స్ కమాండెంట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పోలీస్ శాఖ ఉన్నతాధికారులు సిబ్బంది కోసం సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. క్రమశిక్షణ కలిగిన పోలీస్ శాఖలో పనిచేస్తూ నలుగురికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. పోలీసు శాఖలో అంతర్గత భాగమని, పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తు న్నారని, ప్రతి పోలీస్ స్టేషన్ లో పోలీసు సిబ్బందితో బాటు విధులు నిర్వహి స్తున్నారని, క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్థవం తంగా విధులు నిర్వహిం చారని, ఇక ముందు కూడా ఇదే అదే స్ఫూర్తి కొనసాగిం చాలని సూచించారు. మీ సమస్యలన్నీ డీజీపి దృష్టిలో పెట్టి పరిష్కరించడం జరుగుతుందని హామీ ఇచ్చారు.ఈ దర్బార్ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ రియాజ్, ఎస్బి ఇన్స్పెక్టర్ రామ్ లాల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ నరసింహ, ఆర్ఎస్ఐ శివ శంకర్, జిల్లాలో ఉన్న హెూంగార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వం 4 కోడులను రద్దు చేసేదాకా పోరాటం ఏఐటీయూసీ



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** కేంద్ర బిజెపి ప్రభుత్వం 4 కోడులను రద్దు చేసేదాకా ఏఐటియూసీ పోరాడుతుందని ఏఐటీయూసీ జిల్లా నేతలు అన్నారు. గురువారం వనపర్తిలో ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రాజీవ్ చౌక్ లో ఏఐటియూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి యూనియన్ అధ్యక్షుడు శ్రీను, మెడికల్ కళాశాల వద్ద కళాశాల యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు వరుణ్ ఏఐటియుసీ అరుణ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు టి శ్రీహరి, ప్రధాన కార్యదర్శి మోష, ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, ఉపాధ్యక్షుడు కేశ్రీరామ్ మాట్లాడారు. 1920 అక్టోబర్ 31వ తేదీన బొంబాయిలో ఏఐటీయూసీ ఆవిర్భవించిందన్నారు. దేశంలోనే ఇది తొలి కార్మిక సంఘం అన్నారు.1917 రష్యా కార్మిక రాజ్యం స్ఫూర్తితో దేశంలో కార్మిక రాజ్యం స్థాపన కోసం ఏఐటియూసీ ని ఏర్పాటు చేశారన్నారు. తొలి జాతీయ అధ్యక్షుడిగా లాలాజపతిరాయ్ ఎన్నికయ్యారన్నారు. ఏఐటియుసి ఏర్పడే నాటికి కార్మికుల పరిస్థితి దుర్భరంగా ఉండేదన్నారు. పండుగలకు కూడా యజమానులు సెలవు ఇచ్చేవారు కాదన్నారు. అనేక పోరాటాల ఫలితంగా దేశంలో 44 కార్మిక చట్టాలు వచ్చాయన్నారు. 8 గంటల పని దినం తో పాటు కార్మికుల అభివృద్ధి సంక్షేమానికి అనేక చట్టాలు తెచ్చారన్నారు. దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న చట్టాలను పారిశ్రామికవేత్తలకు లాభం చేకూర్చే దురుద్దేశంతో నాలుగు కోడలుగా విభజించారన్నారు. దీనివల్ల సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు కోల్పోతామని, రోజుకుఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పెరుగుతుందన్నారు. దీనికి వ్యతిరేకంగా ఏఐటియూసీ పోరాడుతుందని, దేశంలో కార్మికులు ఏఐటియూసీ జెండా కింద సంఘటితమై పోరాడాలన్నారు. సమాన పనికి సమాన వేతనం, కార్మికులకు కనీస వేతనం, అభివృద్ధి సంక్షేమం కోసం పోరాటాలను సాగించాలన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఏఐటియూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మోష ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, ఉపాధ్యక్షుడు శ్రీరామ్, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక



**మదనాపురం మేజర్ న్యూస్ :** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించడానికి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ.శ్రీ.శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్, ఈవో, అర్చకుల బృందం మరియు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి. శ్రీహరి, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ రెడ్డి , తదితర కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి నివాసంలో కలసి శ్రీ.శ్రీ.శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ... ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు తప్పకుండా విచ్చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు

## అంగరంగ వైభవంగా శ్రీ కురుమూర్తి స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

### - శ్రీ కురుమన్న కొండకు తరలివచ్చిన భక్తజనం



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. యాగశాల మంటపలంకరణ, పుణ్యాహవాచనము, వాస్తు పూజ, అగ్ని ప్రతిష్ట పూజలతో పాటు ఆవాహిత దేవత పూజలు, హెూమములు, అంకురార్పణ, ధ్వజదివాసము తదితర పూజా కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలకు వేద మంత్రాల తో అర్చకులు అంకురార్పణ చేశారు. శుక్రవారం కార్తీక మాస అమావాస్య కావడంతో జిల్లా నలుమూలల నుంచే కాకుండా గ్రామీణ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు.కొండ దిగువ నుంచి స్వామివారి సన్నిధి వరకు క్యూలైన్లో బారులు తీరి దేవదేవుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కొండ దిగువన కొత్త మట్టి కుండలో స్వామివారికి పచ్చిపులుసు పరమాన్నంతో నైవేద్యం సమర్పించి దాసంగాలతో భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. నేడు స్వామి వారి కళ్యాణ మహెూత్సవం శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కురుమతి స్వామి కళ్యాణ మహెూత్సవం అంగరంగ వైభవంగా జరగనుంది.రాత్రికి శ్రీదేవి భూదేవి సమేత దేవదేవుడు మయూర వాహనంపై మాడవీధులలో ఊరేగనున్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు సన్ షైన్ స్కూల్ విద్యార్థులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** స్కూల్ గేమ్ ఫెడరేషన్ వారు రేపు సంగారెడ్డిలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి అండర్ 14వ కరాటే పోటీలకు స్థానిక సన్ షైన్ స్కూల్ విద్యార్థులు స్రవంతి (ఏడవ తరగతి) కార్తీక్ (6వ తరగతి) పాల్గొనచున్న సందర్భంగా, జిల్లా విద్యాశాఖ సూపరింటెండెంట్ నరసింహారెడ్డి , ఎస్ జి టి జిల్లా సెక్రటరీ నరసింహులు, సన్ షైన్ స్కూల్ కరస్పాండెంట్ అభిలాష్ రెడ్డి, కరాటే కోచ్ అశోక్, శ్రీకాంత్ విద్యార్థులను అభినందించి, రాష్ట్రస్థాయి నుండి జాతీయ స్థాయికి వెళ్లాలని విద్యార్థులను ప్రోత్సహించారు.

## నూతన ఓటర్ల నమోదు అవగాహన కార్యక్రమం



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ అటా నమస్ కళాశాలలో మంగళవారం భారత ఎన్నికల కమిషన్ మరియు కళాశాల ఎలక్ట్రోరల్ క్లబ్ ఆధ్వర్యంలో 18 సంవత్సరములు నిండిన విద్యార్థులను నూతన ఓటర్లుగా నమోదుపై కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ,ప్రజాస్వామ్య ప్రభుత్వ నిర్మాణంలో ఓటర్ల పాత్ర చాలా ముఖ్యమని చదువుతున్న విద్యార్థులు తప్పనిసరిగా నూతన ఓటర్లుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఎలక్ట్రోరల్ క్లబ్ కన్వీనర్ ఎం మద్దిలేటి, అధ్యాపకులు హిమనేల, కేశవర్ధన్ గౌడ్ రెవెన్యూ డిపార్ట్మెంట్ నుండి సునీల్, మధు పాల్గొన్నారు.

## మేఘా రెడ్డి అభయాస్తం ద్వారా రెండు కుటుంబాలకు ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే సోదరులు



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామానికి చెందిన గోల్ల వెంకటమ్మ .బలిజ నాగమనెమ్మలు ఇట ీవల మరణించారు. ఇట్టి విషయాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే మెగా రెడ్డి. మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త తూడి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు రెండు కుటుంబాలకు ఒక్కొక్కరికి ఐదు వేల చొప్పున పది వేల రూపాయలను పంపారు. శుక్రవారం మాజీ ఎంపీటీసీలు కే .సత్యరెడ్డి ఆర్. రామచంద్రయ్య గౌడ్ మాజీ సర్పంచులు, పి.నారాయణ బి చెన్నకేశవులు మాజీ ఉప సర్పంచులు కేశవలు గౌడ్ కే.శివరాజ్ బుచ్చన్న ఆర్.నాగన్న బలరాం ప్రసాద్ సాగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు వెళ్లి బాధిత కుటుంబాలకు నగదును అందజేశారు.

## డైట్ కాస్మోటిక్ చార్జీల పెంపుపై హర్షం



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్షేమ వసతి గృహాలలో, గురుకుల హాస్టల్ లో విద్యానంధల్లోని విద్యార్థి విద్యార్థులకు ప్రతి నెల చెల్లించే డైట్ కాస్మెటిక్ చార్జీలను పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని తాడూరు తెలకపల్లికి చెందిన మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రభుత్వం డైట్ కాస్మోటిక్ చార్జీలు పెంచడంపై కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా ప్రభుత్వానికి ప్రిన్సిపల్ అధ్యాపకులు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రష్మీ, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచార యత్నం

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లాలో జిల్లాలో సంచలనం సృష్టించిన మైనర్ బాలిక రాజేశ్వరి ఆత్మహత్య ఘటన మరువకముందే మరో అరాచకం వెలుగు చూసింది. గద్వాల నియోజకవర్గంలోని ఎమ్మెల్యే స్వంత గ్రామంలో నాయకుడి అనుచరుడు ఇంట్లో ఒంటరిగా ఉన్న మైనర్ బాలికపై హత్యాచారయత్నం చేసినట్టు సమాచారం. ఈ విషయమై జిల్లాలోని ఓ పోలిస్టేషన్‌లో మైనర్ బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. పోలీసుల అదుపులో ఆ యువకుడు ఉన్నట్టు సమాచారం. రాజీ కుదిర్చే యోచనలో ఎమ్మెల్యే ప్రయత్నాలు చేసురునట్లు తెలిసింది.

## రేపు విద్యుత్ వినియోగదారుల దినోత్సవం



**పాలమూరు మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు రెగ్యులేటర్ కమిషన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈనెల మూడవ తేదీన విద్యుత్తు వినియోగదారుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు మహబూబ్నగర్ ఆపరేషన్ సర్కిల్ ఎస్.ఈ.పీ.వీ రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని మహబూబ్నగర్ సర్కిల్ కార్యాలంతోపాటు జడ్చర్ల డివిజన్, రాజాపూర్, దేవరకద్ర సబ్ డివిజన్ కార్యాలయంలో నిర్వహించనున్నట్టు తెలిపారు. మహబూబ్నగర్ జిల్లాకు సంబంధించిన విద్యుత్ వినియోగదారులు, రైతులు సిజిఆర్ఎఫ్, విద్యుత్ బంబుడస్ మన్ శాఖ,విద్యుత్ కనెక్షన్లు,విద్యుత్ పరికరాల వాడకం, విద్యుత్ టారిఫ్ లు పొందాలని, విద్యుత్తు సమస్యలు, అధిక బిల్లులు, పేరు మార్పిడి, చిరునామా మార్పిడి, విద్యుత్తు సరఫరాలో కలిగి అంతరాయం, కాలిపోయిన విద్యుత్ నియంత్రికల తదితర సమస్యలపై ఫిర్యాదులు అందించి పరిష్కారం పొందవచ్చని ప్రకటనలో పేర్కొన్నారు.

## ఘనంగా దీపావళి సంబరాలు



**కోస్గి మేజర్ న్యూస్:** దీపావళి సంబరాలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. గురువారం అమావాస్య సందర్భంగా లక్ష్మీ పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. పట్టణ మరియు మండల ప్రజలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన ప్రజలు తమ ఇళ్లల్లో దీపాలతో అలంకరణలు చేసి, స్వీట్లు పంచుకొని పండుగ ఉత్సవాలను నిర్వహించుకున్నారు. అనంతరం టపాసులు, బాణసంచాలు కాలుస్తూ ఉత్సాహంగా పండుగను జరుపుకున్నారు. చెడుపై మంచిని గెలవడమే గుర్తుగా దీపావళి పండగను జరుపుకుంటారు. పట్టణంలోని అన్ని వ్యాపార సముదాయాల ముందు అరటి, కొబ్బరి మట్టల తోరణాలు కట్టి పూలతో, విద్యుత్ దీపాలతో వ్యాపార సముదాయాలను అలంకరించి లక్ష్మీ పూజలు ఘనంగా నిర్వహించుకున్నారు.

## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన గురుకుల ఉపాధ్యాయులు



**మక్తల్ మేజర్ న్యూస్** మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే ఓల్డ్ బాలుర గురుకుల పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం మెస్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని,ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ని, బీసీ వెల్ఫేర్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్ గౌడ్ ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ హెన్ని, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్తు సమస్యల పరిష్కారం కొరకు వినియోదారుల అవగాహన సదస్సు

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా విద్యుత్ వినియోగదారులందరికి రేపు ఉదయం 10:30 గంటలకు విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం ప్రాంగణంనందు వినియోగదారుల అవగాహన దినోత్సవం నిర్వహించబడునని అట్టి కార్యక్రమంలో విద్యుత్ వినియోగదారుల బిల్లింగ్ సమస్యలు, సరఫరాలో అంతరాయాలు, ట్రాన్స్ఫార్మర్ ల (నియంత్రికల) ఏర్పాట్లు, స్తంభాల ఏర్పాటు వంటి విషయంలో పరిష్కారం కొరకు ఏదైనా సమస్య ఉన్నచో తెలియజేయగలని ఇట్టి సదా అవకాశాన్ని నారాయణపేట జిల్లా విద్యుత్ గృహ, వ్యాపార, పరిశ్రమల, వ్యవసాయ వినియోగదారులు వినియోగించుకోగలరని జిల్లా టీజీఎస్పీడీసీఎల్ డివిజనల్ ఇంజనీర్ బి లక్ష్మీ నరసింహారావు సంజీవరెడ్డి ఎస్ ఇఓపి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**మక్తల్ మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి జన్మదిన పురస్కరించుకొని ఆయన చిన్ననాటి మిత్రులు ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే 53వ జన్మదిన సందర్భంగా 53 మంది రక్తదానం చేసినట్టు ఆత్మీయ మిత్ర బృందం తెలిపారు. అనంతరం డిఎంహెచ్ఓ డాక్టర్ సౌభాగ్య లక్ష్మి చేతుల మీదుగా రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చిన్ననాటి మిత్రులు సీఎన్ మూర్తి, గణేశ్ కుమార్, కావలి శ్రీనివాసులు,సోమశేఖర్ గౌడ్, గోవర్ధన్, ఆమ్మన్న, నరేందర్ రెడ్డి, బోడ్కె శ్రీకాంత్, చిన్న కొండయ్య, వాకిటి శ్రీనివాసులు,వెంకట్రామిరెడ్డి, కాడ్గి సత్యనారాయణ, చిన్న వెంకటేష్, తిరుపతి సత్యనారాయణ, సొంత శ్రీకాంత్, గోల్డ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**అమరచింత, మేజర్ న్యూస్:** మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి యొక్క జన్మదిన వేడుకలను శుక్రవారం అమరచింత మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు.



అమరచింత పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయుబ్ ఖాన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి జన్మదిన పురస్కరించుకుని కేకు కట్ చేశారు. కాంగ్రెస్ శ్రేణులు అందరూ స్వీట్లు పంచుకొని ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కేజీ. మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్, శ్యాం కుమార్, తౌఫిక్, తదితరులు ఉన్నారు. అలాగే పట్టణంలోని వీఆర్ఏ భవనం ఆవరణలో ముస్లిం యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి యొక్క జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అలాగే మండల పరిధిలోని నందిమల్ల గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులు జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.



**మదనాపురం మేజర్ న్యూస్ :** మక్తల్ ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన, వనపర్తి జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు పుట్టా బాలరాజు , అజ్జకొల్లు మాజీ సర్పంచ్ వాకిటి సత్యం ,జిల్లా డైరెక్టర్ సంద రంగస్వామి , మేకల వెంకటస్వామి జిల్లా కార్యదర్శి, తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉద్యమిస్తేనే సమస్యల పరిష్కారం...తపస్ రాష్ట్ర అధ్యక్షులు హన్మంత రావ్

**మరికల్ మేజర్ న్యూస్:** ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ సమస్యల పరిష్కారము ఉద్యమాల ద్వారానే సాధ్యమని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు హనుమంతరావు అన్నారు. శుక్రవారం మరికల్ మండల వనరుల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా డిఏలు పెండింగ్లో ఉంటూ పీఆర్సి ప్రకటించకపోవడం వల్ల ఉపాధ్యాయ ఉద్యోగులకు తీవ్రమైన ఆర్థిక నష్టం జరిగిందని వాపోయారు. నూతన ప్రభుత్వం వీటిని నెరవేరుస్తుందని ఆశతో ఎదురుచూసినా ఎలాంటి ఫలితం లేకుండా పోయిందని అన్నారు. వీటి సమస్యలు నెరవేరాలంటే ఖచ్చితంగా ఉద్యమ బాట పట్టాల్సిందే అనే ఉద్దేశంతో పాఠశాల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఉద్యమ కార్యాచరణ ప్రకటించడం జరిగిందని తెలిపారు. 317 బాధితులకు న్యాయం చేయాలని, పాత పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. నవంబర్ 5న జిల్లా స్థాయిలో దీక్ష కార్యక్రమం నవంబర్ 23న రాష్ట్రస్థాయిలో ఇందిరాపార్క్ వద్ద ధర్మాగ్రహ దీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేర్ కృష్ణారెడ్డి, నరసింహ మరికల్ అధ్యక్ష కార్యదర్శులు సురేష్ కుమార్, శివశంకర్ ధన్వాడ అధ్యక్షుడు సురేష్ బాబు తపస్ నాయకులు సికిందర్, నరేందర్, జ్ఞానేశ్వర్, శ్రీనివాస్, మన్మత్ కుమార్, రమేష్, వెంకటేష్ రాజు, రవీందర్, నరసింహ రాజు, తిరుపతయ్య, చంద్రశేఖర్, అశోక్, శ్రీనివాస్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి పొరపాట్లు లేకుండా సర్వే చేయాలి -మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి పొరపాట్లు లేకుండా సర్వే చేయాలని మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు అన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మునిసిపల్ కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వే పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సర్వే ద్వారా సేకరించిన సమాచారాన్ని ప్రభుత్వానికి సరైన వివరాలను రోజువారిగా అందజేయాలని సూచించారు. కుటుంబ వివరాలు కొన్ని కోడ్ సంఖ్యలో రాయాల్సి ఉంటుందని ప్రతి అంశం యొక్క కోడును స్పష్టంగా అర్థం చేసుకొని నమోదు చేయాల్సి ఉంటుందని తెలియజేశారు. నవంబర్ 1, 2 వ తేదీల్లో ఇంటింటికి స్టిక్కర్లు అతికించే కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. కుటుంబ సభ్యులు వెల్లడించిన వివరాలను మాత్రమే నమోదు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో మేనేజర్ అబ్దుల్ సలాం తో పాటు సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు మరియు వార్డ్ ఆఫీసర్లు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రేవల్లి మండలం కేశంపేట గ్రామానికి చెందిన బంకల లక్ష్మమ్మ గత కొంతకాలంగా అనారోగ్యానికి గురైంది. మెరుగైన చికిత్స చేయించుకునేందుకు వారి ఆర్థిక పరిస్థితి సరిపోదని ఇందుకు సహాయం చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని వారు ఆశ్రయించారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే చికిత్స నిమిత్తం రూ లక్ష యాభై వేల ఎల్ఓసిని మంజూరు చేయించారు. గురువారం వనపర్తి క్యాంపు కార్యాలయంలో ఎల్వోసిని బాధితురాలు కుమారుడు వెంకటయ్యకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పర్వతాలు, సురేష్ గౌడ్, నాగశేషి, నాగిరెడ్డి, వెంకటయ్య గౌడ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఆశయాలను సాధించుకుందాం - వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య



**తెలకపల్లి మేజన్యూస్:** మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ దేశానికి అందించిన ఆశయాలను ఆదర్శాలను సాధించుకుందామని సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య అన్నారు. గురువారం ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో మండల పార్టీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్యతో పాటు మాజీ ఉప సర్పంచ్ ఎం బాల గౌడ్ మాజీ ఎంపిటిసి విజయలక్ష్మి, శారద, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వారణాసి శ్రీనివాసులు, శివ, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సమగ్ర సర్వే పకడ్బందీగా నిర్వహించాలి



**వెల్దండ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టగా ఆత్మకంగా తీసుకున్న ఇంటింటి సమగ్ర సర్వే పకడ్బందీగా నిర్వహించేలా అధికారులు చొరవ చూపాలని వెల్దండ ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి సూచించారు. శుక్రవారం వెల్దండ మండల పరిషత్ సమావేశ మందిరంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించి ఇంటింటి సమగ్ర సర్వే మెటీరియల్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ. గ్రామాలలో ఇంటింటికి తిరిగి సమగ్ర పూర్తి సమాచారంతో సర్వే నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి లక్ష్మణ్ , పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

# పేదరిక నిర్మూలన కోసం కృషి చేసిన ఇందిరమ్మ

## - రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** పేదరిక నిర్మూలన కోసం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఎంతో కృషి చేశారని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. గురువారం ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక క్లాక్టవర్లో గల ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. సర్దార్ వల్లభబాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొత్వాల్ మాట్లాడుతూ ఇందిరాగాంధీ ప్రధానిగా తన హయాంలో రాజభరణాలు రదుదేశారని,, బ్యాంకులను జాతీయం చేసి ప్రజా సంక్షేమం కోసం విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని అన్నారు. మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్,, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మార్కెట్ చైర్మన్ బిక్కరి అనిత, వైస్ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు చంద్రకుమార్ గౌడ్, ఎన్పీ. వెంకటేశ్, డిసిసి మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు సిరాజ్ ఖాద్రీ, రాములుయాదవ్, అజ్మత్అలీ, గంజి ఆంజనేయులు, నాగరాజు, ఖాజ పాష, తిరుమల వెంకటేష్ పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రణాళికలను క్షేత్రస్థాయిలో సిద్ధం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ,కుల సమగ్ర సర్వేకు ఎన్యూమరేట ర్లు ఇంటింటి ప్రణాళికలను క్షేత్రస్థాయిలో సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం మల్దకల్ మండలంలోని సద్దనోనిపల్లి గ్రామంలో త్వరలో చేపట్టనున్న ఇంటింటి సర్వే నిర్వహణ సన్నద్ధతను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 1 నుండి 3వ తేదీ వరకు సర్వే ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని అన్నారు. నవంబర్ 1వ తేదీ నుంచి 3 వరకు ఇండ్ల జాబితా సేకరించి ఇంటింటికి స్టిక్కర్స్ అతికించాలని సూచించారు.గ్రామ పంచాయితీ సెక్రటరీతో మాట్లాడుతూ ప్రతిరోజూ ఎన్యూమరేటర్లు ఎంతమందిని సర్వే చేస్తున్నారో, ప్రతి ఇంటికి ఎంత సమయం తీసుకుంటున్నారో వివరాలను అడిగి తెలుసుకున్నారు.పంచాయితీ సెక్రటరీ, “మా దగ్గర ఇద్దరు ఎన్యూమరేటర్లు ఉన్నారని, 282 ఇళ్ళు ఉన్నాయని,ప్రతి ఎన్యూమరేటర్ 141 ఇళ్ళు సర్వే చేస్తామని కలెక్టర్ కు తెలిపారు. సర్వేలో భాగంగా 2011 భారత గణాంక విభాగం సర్వేలోని లేఅవుట్ మ్యాప్ను ప్రాథమిక ఆధారంగా ఉపయోగించాలని ఆదేశించారు. ఇళ్ల లిస్ట్ సర్వే చేసేటపుడు, ఈ మ్యాప్ ఆధారంగా ప్రతి ఒక్క ఇంటి వివరాలు పకడ్బందీగా సేకరించాలని పేర్కొన్నారు.ఒకే ఇంట్లో ఒకటి కంటే ఎక్కువ కుటుంబాలు ఉంటే, వాటిని “1/1,” “1/2,” “1/3” వంటి లేబులింగ్ విధానం ద్వారా వేర్వేరుగా నమోదు చేయాలని సూచించారు. ఈ విధంగా లేబులింగ్ చేయబడిన ఇంటి సంఖ్యల్లో మార్పు లేకుండా మ్యాప్లో స్థితి అలాగే ఉంచాలన్నారు. కానీ కొత్తగా నిర్మించిన ఇళ్లు లేదా కూలిన ఇళ్లు ఉంటే, ఆ వివరాలను మ్యాప్లో సరిచేయాలని ఆదేశించారు. హౌజింగ్ లిస్ట్ అయిన ప్రతి ఇంటి ముఖ్య ద్వారానికి ప్రక్కన స్టిక్కర్ ని అతికించాలన్నారు. ఇంటింటి సర్వే నవంబర్ 6 నుండి 18 వ తేదీ వరకు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వే పూర్తయ్యాక నవంబర్ 19 నుండి 27 వ తేదీ వరకు డేటా ఎంట్రీ పనులను ఎలాంటి తప్పులు లేకుండా నిర్వర్తించాలని అన్నారు. ఎలాంటి తప్పు లు లేకుండా సర్వే పక్కగా చేయాలని, ఏ ఒక్క విషయం తప్పి పోకుండా అన్ని వివరాలు సేకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోజిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఎం.పి.డి.ఓ ఆంజనేయ రెడ్డి, ఎన్యూమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు

## ఎనుమరేషన్ బ్లాక్లో ఇళ్ల జాబితా పకడ్బందీగా చేపట్టాలి - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**కోస్గిమేజర్ న్యూస్:** ఎనుమరేషన్ బ్లాక్ లో ఇళ్ల జాబితా తయారీ పకడ్బందీగా చేపడుతూ, ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ వేయాలని నారాయణపేట్ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నారాయణపేట జిల్లాలోని కోస్గి మండలం నాచారం గ్రామంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా ఇళ్ల జాబితా ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ చేస్తున్న తీరును ఆమె క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 6వ తేదీ నుంచి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే చేపట్టనుందని అందులో భాగంగా జిల్లా లోని ప్రతి ఎనుమరేషన్ బ్లాక్ లో ఒక్క ఇల్లు కూడా వదిలివేయకుండ ఇళ్ల జాబితా తయారీ పకడ్బందీగా చేపట్టాలనీ అధికారులకు సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ వేయాలని, హౌస్ లిస్టింగ్ చేయు సమయం లో ఇంటి యజమాని పేరు, ఫోన్ నంబర్ నమోదు చేసుకోవాలని తెలిపారు. మండల అభివృద్ధి అధికారులు, మండల తహసిల్దార్లు, మండల పంచాయతీ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శులతో, ఎనిమిరేటర్స్, సూపర్వైజర్లతో సమన్వయం చేసుకొని ఏరోజు ఏ గ్రామం నందు, ఏ వార్డు నందు హౌస్ లిస్టింగ్ జరుగుతుందో దానికి సంబంధించిన వివరాలు ప్రజలందరికీ ముందస్తు గా తెలియజేయలని సూచించారు. శనివారం, ఆదివారం రెండు రోజులు హౌస్ లిస్టింగ్ ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ చేయడం, ప్రతి ఇంటికి సంబంధించిన వివరాలు తీసుకోవడం కోసం ఎనుమరేటర్స్ ఇంటింటికి రావడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా కోస్గి మున్సిపల్ కమిషనర్ నాగరాజు పట్టణ పరిధిలోని వార్డులో ఏనుమా రేషన్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతి ఇంటి సమాచారాన్ని పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కోస్గి ఎంపీడీవో శ్రీధర్,అంగన్వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

## నిరుపయోగంగా ఉన్న బండారు బావి నీటి పంప్ హౌస్ రూమ్ని తొలగించాలి

### : గజరాజుల తిరుమలేష్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో గత కొన్నేళ్లుగా బండారు బావి త్రాగునీరు దాహం తీర్చిన వనపర్తి ప్రజలకు, ప్రస్తుతం వాటిని వాడుకంలో లేనందువల్ల పూడ్చి వేయడం జరిగింది, దాని పక్కన ఉన్న పంప్ హౌస్ రూమ్ నిరుపయోగంగా ఉండడం చేత దాన్ని చుట్టుపక్కల చెత్తాచెదారం, పందుల బెడదాం పారిశుద్ధ్యం లోపించడం వల్ల క్రిమి కీటకాల సీజనల్ వ్యాధులతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అదేవిధంగా అర్ధరాత్రి అయితే క్షుద్ర పూజలు చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు కావున వెంటనే ఈ పంప్ హౌస్ రూమ్ తొలగించాలని స్థానిక ప్రజల బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గజరాజుల తిరుమలేష్ కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు రాఘవేంద్ర సాగర్ యువమోర్చా నాయకులు తేజ, వంశీ కృష్ణ, స్థానిక యూత్ సభ్యులు సంతోష్, మనోహర్, అభి, చింటూ, శ్రీకర్ పాల్గొన్నారు

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757